# విద్యావంతుడైన వ్యక్తి మ్యానీఫెస్టో చైర్మన్ అని నమ్మి ఓట్లు వేసిన ఆడబిడ్డలను మోసం చేసిండ్లు

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి(మంథని) నవంబర్ 14(వుదయం ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల అమలును విస్మరించిందని, ముఖ్యంగా ఆడబిడ్డలకు ఆశచూపి మోసం చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను వంచించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును ఎండగడుతూ ఈ నెల 14 నుంచి డిసెంబర్ 09వరకు చేపట్టిన కాంగ్రెస్ ప్రజా వంచన దినాలు నిరసన కార్యక్రమాల్లో బాగంగా గురువారం మంథని పట్టణంలోని గాంధీచౌక్‌లో జాతిపిత గాంధీకి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో పాటు మరో 420 హామీలను ప్రజల ముందు పెట్టి నయవంచన చేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పాలకులు 11నెలలు గడుస్తున్న ఆరు గ్యారెంటీల్లో కేవలం ఒక్క ఉచిత ప్రయాణం మినహా ఏవీ అమలు చేయడం లేదన్నారు. ఇందులో ముఖ్యంగా ఆడబిడ్డలకు నెలకు రూ.2500లు ఇస్తామని, ఇందిరాగాంధీ, మహాత్మాగాంధీ ఫోటోలు పెట్టుకుని మ్యానీఫెస్టో చూపించి దగా చేశారన్నారు. అయితే మంథని ఎమ్మెల్యే మ్యానీఫెస్టో చైర్మన్‌గా ఉండటంతో చదువుకున్న వ్యక్తి మనకు న్యాయం చేస్తాడని నమ్మి ఓట్లు వేస్తే నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలుపై శ్రద్ద చూపలేదన్నారు. బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు అగ్రవర్ణాలలో ఉన్న పేదలు నమ్మి చదువుకున్న వ్యక్తి అని ఓట్లు వేస్తూ 5 సార్లు అవకాశం ఇస్తే ఇప్పటి వరకు ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒక్క పథకం కూడా అమలు కాలేదని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేయకపోవడానికి నిరసనగా ప్రజా వంచన దినాలను 20 రోజులపాటు డిసెంబర్ 9 వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆడబిడ్డలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, తమకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదంటూ గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆనాడు రాహుల్ గాంధీ చెప్పినట్లు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో 2500వేస్తామని ప్రకటించారని, అలా ఎంత మంది మహిళల ఖాతాల్లో జమ అయ్యాయో గమనించాలన్నారు. మహారాష్ట్ర ఎన్నికల నేపధ్యంలో అక్కడకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణాలో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అనేక పథకాలు అమలు చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారని,తెలంగాణలో ఏ తరహాలో మోసం చేశారో అదే తరహాలో మహారాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశ స్వాతంత్ర్యం కోసమే కాంగ్రెస్ పార్టీని స్థాపించామని, స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలని ఆనాడే మహాత్మా గాంధీ చెప్పారని, ఆనాడే కాంగ్రెస్ పార్టీ గురించి గాంధీకి తెలిసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, భయభ్రాంతులకుగురి చేస్తున్నారని, కొడంగల్‌లో జరిగిన సంఘటనపై బీఆర్ఎస్ పార్టీని బదనాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తమ వద్దకు ప్రజలు వస్తుంటారని, వారి సమస్యలపై పోరాటం చేయడం సహజమేనన్నారు. కేసులకు భయపడి పోరాటాలు ఆపితే ఆనాడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చేది కాదని, ఈనాడు తెలంగాణ వచ్చేది కాదని, మనం ప్రజాప్రతినిధుల అయ్యేవారం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, రేవంత్ సర్కార్ పనితీరును ఎండగట్టి పోరాటం చేయాలని, డిసెంబర్ 09వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నెహ్రూ ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సహకార సంస్థలు నిర్మించారు

## పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి) జవహర్ లాల్ నెహ్రూ ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సహకార సంస్థలు నిర్మించారని మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి అన్నారు గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రంలో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి సహకార జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 71 వ అఖిలభారత సహకార సంఘ వారోత్సవాలను జరుపుకుంటున్నట్లు భారతదేశ మొదటి ప్రధానిగా జవహర్ లాలూ నెహ్రూ ఆధ్వర్యంలో ఈ సహకార సంస్థలు ఏర్పడ్డాయని రైతులకు న్యాయం జరిగేలా సంస్థలను ఏర్పాటు చేశాడని దీంతో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సంఘసంస్కరణ నిర్మించాడని తెలిపారు మనం అందరం ఏమి సాధించలేమని అనుకోవద్దని అందరం కలిసి సంఘసంస్కర్తలమైతే మనిషికో రూపాయి కానీ లేకుంటే పని విషయంలో కానీ మనిషికింత సహకారం చెస్తే అందరి అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని భారతదేశంలో సహకార సంఘం నిరూపించడం జరిగిందన్నారు ఈ రోజు జిల్లాలోనైతేనేమి భారతదేశంలో ఉన్నటువంటి అన్నీ కేంద్ర సహకార బ్యాంకులు సేవలో చాల అభివృద్ధి సాధించాయి అని అన్నారు మన కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి నాలుగు అయిదు సహకార సొసైటీలు అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందాయి ఆలాగే మన సొసైటీకి కూడా గత సంవత్సరం 2023 సంవత్సరముగాను భారతదేశంలో ఎక్సలెంటివ్ అవార్డు తీసుకోవడం జరిగింది దీనికి సహకరించినటువంటి రైతు సోదరులందరికి సిబ్బందికి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వారం రోజులపాటు సహకార సంఘం సంస్థ ఆధ్వర్యంలో వలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు,పిఏసీఎస్ మాజీ చైర్మన్ ఎనమంద్ర వామన్ రావు, పిఏసీఎస్ సీఈఓ, రాజబాబు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాపర్టీ నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

## జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





గద్వాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) ప్రాపర్టీ నేరాల పై పూర్తి దృష్టి సాధించి అట్టి కేసులలో సరైన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతికతను ఉపయోగించి త్వరగా కేసులను చేదించాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. గద్వాల్ పట్టణం తో పాటు, జిల్లాలో ప్రాపర్టీ నేరాలు జరగకుండా వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రోజు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో వారి ఛాంబర్ లో సమావేశ అయి ప్రాపర్టీ నేరాలపై సమీక్షించారు. ప్రాపర్టీ నేరాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నేరాలు జరిగిన వెంటనే తగిన సాక్ష్యాధారాలను సేకరించి సాంకేతిక పరిజ్ఞాన%శీ%తో కేసులను త్వరగా చేదించాలనీ సూచించారు. ప్రాపర్టీ నేరాలలో జైలు నుండి విడుదల అయిన వారిపై, రిపిట్ ప్రాపర్టీ నేరస్థుల పై, గతంలో ప్రాపర్టీ నేరాలలో పాల్గొన్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో తరుచూ ప్రాపర్టీ నేరాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసి అక్కడ పెట్రోలింగ్ తో పాటు రాత్రి సమయంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా సీసీ కెమెరాలు లేని చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆయా ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలని, సర్ప్రైస్ వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నేను సైతం కార్యక్రమంలో బాగంగా ఆయా షాప్స్ లలో, వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గద్వాల పట్టణం లో ప్రాపర్టీ నేరాలు జరగకుండ పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్ చుట్టు ప్రాంతాలలో పెట్రోలింగ్, గస్తీ ను పెంచడంతో పాటు సిబ్బందితో ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు నిఘా ఉంచాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా పట్టణములోని కాలనీ వాసులతో సీసీ కెమెరాల ప్రాధాన్యత, ఉపయోగం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్తగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేటట్లు ప్రోత్సహించాలనీ ఆదేశించారు. గద్వాల్ సర్కిల్ పరిధిలోనీ సిబ్బంది తో ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేసి రాత్రి సమయాలలో తిరిగే బీట్స్ ను మరిన్ని పెంచాలని సూచించారు. పట్టణంలో వ్యాపార సముదాయాలను రాత్రి 10:30 గంటలకు క్లోజ్ చేపించి రాత్రి 11:00 గంటల నుండి పట్టణంలో తిరిగే వారిని వివరాలు అడిగి తెలుసుకొని పంపడం, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వారిని పాపీలాన్ డివైజ్ ద్వారా ఫ్రింగర్ ఫ్రింట్స్ తీసుకొని పరిశీలించడం చెయ్యాలని అన్నారు. గతంతో గద్వాల్ పట్టణంలో పని చేయని 103 సీసీ కెమెరాలను పునరుద్ధరించడం జరిగింది. వీటికి అదనంగా ఎక్కువగా ప్రాపర్టీ కేసులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను కూడా గుర్తించి అక్కడ పని చెయ్యని సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని సూచించారు. ఇంటి భద్రతా గురించి కాలనీలలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి సెంటర్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడం గురించి, ఇల్లును విడిచి వేరే ఊర్లకు వెళ్ళేటప్పుడు పక్క ఇంటి వారిని కనిపెడుతూ ఉండమని చెప్పటం లేదా పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం గురించి, ఆ సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోకుండా బ్యాంక్ లాకర్స్ లలో పెట్టుకోవడం గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి.ఎస్పి సత్యనారాయణ, గద్వాల్, ఆలంపూర్ సీఐలు శ్రీనివాస్, రవి బాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్ టౌన్, రూరల్ ఎస్సైలు కల్యాణ్ కుమార్, శ్రీకాంత్, సీసీఎస్, డీసీఆర్బి ఎస్సై లు విజయ్ కుమార్, రజిత పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు పారదర్శకత, బాధ్యత పాటించాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలులో కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు పారదర్శకత, బాధ్యత పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మల్హర్ మండలం, కొండంపేట మరియు కాటారం మండలం, శంకరంపల్లి గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లకు మరియు రైతులకు విక్రయాల్లో పాటించాల్సి జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.రైతులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదుర్కొనే సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. కొలతలు మరియు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.రైతులు పంట ఉత్పత్తులు సురక్షితంగా విక్రయించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.రైతులకు సంపూర్ణ సహకారం అందిస్తూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్కు న్యాయం కావాలంటూ లేక అందించిన గంగపుత్రులు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గంగపుత్రులకు న్యాయం చేయండి.**

**నర్సంపేట మాజీ సర్పంచ్ గుంటి కిషన్, విద్యా సంస్థల అధినేత జిజుల సాగర్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 14. నర్సంపేట కు చెందిన గంగపుత్ర సంఘం నాయకులు బీసీ కమిషన్కు బీసీ కులాల కు జరుగుచున్న మోసంను స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి కావలసిన రిజర్వేషన్ ను పెంచాలని జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ బీసీ లలో ఏ బి సి డి లకు వాటప్రకరం రిజర్వేషన్ కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. బీసీ. ఏ కులానికి జరుగుచున్న కుట్రలను. కులస్తులు గమనిచారని ఇతర కులస్తులను బీసీ. ఏ కులంలో చేర్చరాదని వారు కమిషన్ చైర్మన్ బోయిన బుసని వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గుంటి కిషన్, ఎర్రబోయిన, జీజులసాగర్, పూస ఏకాంబరం. డా బయ్య సాంబమూర్తి. గుంటి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుంరం భీము 84వ వర్ధంతి కార్యక్రమం



కాసిపేట నవంబర్ 14 (వుదయం విలేకరి) మండలంలోని రొట్టెపల్లి గ్రామపంచాయతీ పరిధి లో కుంరం భీం 84వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని భీము 1940 ప్రాంతంలో ఆదివాసుల ఖ్యాతి మనుగడ కోసం జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో నైజం ప్రభుత్వంలో విరోచితంగా పోరాటాలు చేయడం జరిగిందని వారి త్యాగాల ఫలితంగానే ఏజెన్సీ ప్రాంతాలు ఏర్పడి వారి హక్కులను కాపాడుట కొరకు 1/70 చట్టం పెస చట్టాలు తీసుకురావడం జరిగిందని వీటిని రాబోయే తరాలు సాధించాలంటే ఇప్పటి యువతి యువకులు బాగా చదువుకోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య పాల్గొనగా సభ అధ్యక్షులుగా పెంద్రం హన్మంతు కుంరం భీం యువజన సంఘం అధ్యక్షులు ఆడ జంగు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు అత్రం జంగు మడావి వెంకటేష్ మాజీ జెడటిసి పల్లె చంద్రయ్య సుధాకర్ రెడ్డి గ్రామ పటేళ్లు చిక్రం భీము రామకృష్ణ గణపతి ఆడ జంగు యువకులు జగన్ రాందాస్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# దోషులను కఠినంగా శిక్షించాలి

## ఉద్యోగ జేఏసీ



బెల్లంపల్లి, నవంబరు14 (వుదయం ప్రతినిధి) వికారాబాద్ లో ఉద్యోగులపై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగ జెఎసి అధికారులు డిమాండ్ చేశారు. గురువారం తాండూర్ మండల కేంద్రంలో ఉద్యోగ జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉన్నత స్థాయి ఉద్యోగులకే రక్షణ లేనప్పుడు కిందిస్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏంటి అని అన్నారు. అధికారుల రక్షణ ప్రభుత్వం బాధ్యత అని అన్నారు. మళ్ళీ ఇలాంటి ఘటన పునావృతం కాకుండా దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిరసనలో తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పఠాన్, ఎంపీఓ అనిల్ కుమార్, ఆర్ ఏజజోద్దీన్, ఏఈఓ శంకర్,ఏపీఓ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేదవ్యాస హైస్కూల్లో వెజిటేబుల్స్ డే వేడుకలు






పెద్దపల్లి జిల్లా:నవంబర్, 14, (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో వెజిటేబుల్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవితానికి కూరగాయలు, ఆకుకూరలు ఎంతగానో ఉపయుక్తమని, విద్యార్థులు మేధావులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ కచ్చితంగా కూరగాయలు, ఆకుకూరలు తినడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

పాఠశాల నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు వివిధ రకాల కూరగాయల వేషధారణలో పాల్గొని, వాటి పోషక విలువల్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు రాజశ్రీ, సబితా, ప్రిన్సిపాల్ కోటసదయ, డైరెక్టర్ గుర్రం దివాకర్, కరస్పాండెంట్ సౌమ్య ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేరూరు శివాలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



సాగర్ నియోజకవర్గం నవంబర్ 14 (వుదయం ప్రతినిధి ) అనుముల మండలం పేరూరు శివాలయం లో ఈరోజు ఉదయం పూజా కార్యక్రమం లో స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి పాల్గొని పేరూరు లోని వివిధ అభివృద్ధి కార్యక్రమ లా గురించి అడిగి తెలుసుకున్నారు గుడి లోని కొనేరును బాగు చేయించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే జై వీర్ ని కోరడం జరిగింది కార్యక్రమంలో నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ మండల నాయకులు స్వాములు పాల్గొనడం జరిగింది


## పత్తిపాకలో కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా, నవంబర్ 14 (ఉదయం ప్రతినిధి): ధర్మారం మండలంలోని పత్తిపాక గ్రామ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయల విలువైన స్పోర్ట్స్ మెటీరియల్, బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొలుముల దామోదర్ కెనడా నుండి వీడియో కాల్ ద్వారా ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బాలల దినోత్సవాన్ని మరింత ఆనందంగా జరుపుకునే ఉద్దేశంతో ఆటవస్తువులు, స్వీట్లు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తమపై చూపిన ప్రేమకు ఆటవస్తువులు, బహుమతులు, స్వీట్లు పంపించిన దామోదర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు, పరీక్షిత్ నరేందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లయ్య, గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి డా. అనిల్ కుమార్, కొలుముల ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, కార్యదర్శి కిరణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పద్మ, ఫౌండేషన్ సభ్యులు మదన్ మోహన్, సందీప్ రెడ్డి, ఉపాధ్యాయులు శారద, సునీల్, గౌతమ్, అంగన్ వాడి టీచర్ వినోద తదితరులు పాల్గొన్నారు.

## వేదవ్యాస హైస్కూల్లో వెజిటేబుల్స్ డే వేడుకలు




పెద్దపల్లి జిల్లా:నవంబర్, 14, (వుదయం) ప్రతినిధిబీ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వేదవ్యాస హైస్కూల్లో వెజిటేబుల్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవితానికి కూరగాయలు, ఆకుకూరలు ఎంతగానో ఉపయుక్తమని, విద్యార్థులు మేధావులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ కచ్చితంగా కూరగాయలు, ఆకుకూరలు తినడం అలవాటు చేసుకోవాలని సూచించారు.




పాఠశాల నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులు వివిధ రకాల కూరగాయల వేషధారణలో పాల్గొని, వాటి పోషక విలువల్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు రాజశ్రీ, సబితా, ప్రిన్సిపాల్ కోటసదయ, డైరెక్టర్ గుర్రం దివాకర్, కరస్పాండెంట్ సౌమ్య ఉమామహేశ్వర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు.

వుదయం(ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పుల్లెన్ సాయిలు(మెడికల్) గారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలోపాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి నల్చర్ భారతి రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు బి ఆర్ స్ మండల పార్టీఅధ్యక్షులు వెంకట్రావు దేశాయ్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి.



చెన్నరావుపెట. ,నవంబర్14(వుదయం ప్రతినిధి):
ఆశీర్వదించారు..శంకరం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజేంద్ర ప్రసాద్ –ఉష దంపతుల కుమారుడు చిన్నారి నైనీష్ నాయక్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేశ్ తప్పేట రమేశ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుభూక్య భాస్కర్ లింగ గిరి మాజీ సర్పంచ్ భాస్కర్ రాంచంద్ మేగ్య మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు హనుమ నాయక్ రాజేందర్ మహేందర్ రాజు శివ వీరు రవి శ్రీను సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## నిషిద్ధ పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు.



నర్సంపేట ,నవంబర్14(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని శాంతినగర్ కు చెందిన గుల్లపెల్లి రమేష్ %ం%/0 నరసింహా రాములు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట ఎస్సైలు రవికుమార్ , అరుణ్ లు తన సిబ్బందితో రమేష్ ఇంటిని తనిఖి చేయగా తన వద్ద 33,990 /బి రూపాయల విలువ గల పొగాకు ఉత్పత్తులు లభించినట్టు తెలిపారు. వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి, వాటిని స్వాధీనపరచుకొని గుల్లపెల్లి రమేష్ పైకేసు కేసు నమోదు చేసినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఎవరైనా పేకాట , గంజాయి, పి డి యోస్ బియ్యం, పొగాకు ఉత్పత్తులు, సంబంధిత రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు



కాసిపేట నవంబర్ 14 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.

భారత ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు, 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు బోధించారు. నృత్య పోటీలు, డ్రామా, ఫ్యాన్సీ డ్రెస్ షో వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి**
**సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి**
**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): సరైన తేమ శాతంతో దాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పటికీ సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయనట్లయితే కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నల్గొండా జిల్లా, నకిరేకల్ మండలం, చందుపట్ల, తాటికల్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ చందుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ తేమశాతాన్ని ,కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించి కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతూ సరైన తేమ శాతంతో ధాన్యం వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఆలస్యం చేసినట్లయితే ధాన్యం తేమశాతం పెరిగి, వర్షం వస్తే తడిసిపోయే అవకాశం ఉందని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తాటికల్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ తేమశాతాన్ని, ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొడ్డు, సన్న రకాలు వేరువేరుగా తీసుకోవాలని ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని కలపవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పిల్లి సుధాకర్ మాల పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14( వుదయం ):జగిత్యాల మాల మాల ఉపకుల బంధువుల జిల్లా జేఏసీ చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా అంబేద్కర్ చౌరస్తాలో పిల్లి సుధాకర్ మాల పాదయాత్ర పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల మహానాడు రాష్ట్ర జేఏసీ నాయకులు మేడి అంజయ్య , గౌరవ అధ్యక్షులు బొల్లం విజయకుమార్ లు పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ నాయకులు మేడి అంజయ్య మాట్లాడుతూ పిల్లి సుధాకర్ మాల పాదయాత్ర 15 వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు రాయపట్నం వద్ద ప్రారంభం అయి 17 వ తేదీన ఆదివారం జగిత్యాలకు చేరుకుంటారు అని తెలిపారు.

17 న ఉదయం జగిత్యాల జిల్లా యందు పాదయాత్ర ప్రారంభమవుతుంది అని తెలిపారు. అనంతరం జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ పాద యాత్ర కు మాల మహిళలు మాల నిరుద్యోగులు మాల ఉపకుల నాయకులు అందరూ ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయండి అని కోరారు. పాదయాత్ర అనంతరం ముఖ్య కార్యకర్తల మీటింగు 11 గంటలకు జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని 20 మండలాల ముఖ్య నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద గల శివ సాయి బ్యాంకెట్ హాల్ లో ఉదయం 11 గంటలకు మీటింగ్ నిర్వహిస్తాం అని అన్నారు. ఈ ముఖ్య నాయకుల సమావేశానికి మండలాలలో గల మాల మాల ఉపకుల నాయకులు ప్రతి మండలానికి ఐదుగురు చొప్పున పాల్గొని విజయవంతం చేయగలరని జగిత్యాల జిల్లా జేఏసీ చైర్మన్ నకుమల్ల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహానాడు సలహాదారులు మద్దెల నారాయణ, కొప్పుల వెంకటరమణ, కంటే ఆంజనేయులు, జిల్లా జిల్లా కన్వీనర్ కారంగుల వసంతరావు, జేఏసీ నాయకులు చిత్తారి ప్రభాకర్, మేదరి శ్రీహరి, సూరమల్ల సతీష్, కొనగంటి రాజయ్య ,ఉరుమట్ల లక్ష్మణ్, కడప ఉద్యోగ సంఘాల జిల్లా నాయకులు కాయతి శ్రీనివాస్, జాన గోపి, చేనేళ్ల సుమన్, జిల్లా మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల నవంబర్ 14(వుదయం ప్రతినిధి) నల్లగొండ జిల్లా నకిరేకల్బ్ నియోజకవర్గం చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఈరటి ఉషమ్మ సంతాప సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వేముల వీరేశం ఆదేశానుసారము ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్కంటి సత్తి రెడ్డి, ఏనుగు రఘుమా రెడ్డి,దేశ బోయిన మల్లమ్మ,చిర్రగోని శ్రీశైలం,చీమల వీరేశం,అంశాల సత్తయ్య,కాటం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అడ్వెంచర్ క్యాంపుకు సుల్తాన్పూర్ జేఎన్టీయూ విద్యార్థి

ఆందోల్, నవంబర్ 14(ఏ.ఎం.ఎస్): రాష్ట్రంలోని జేఎన్టీయూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ నేషనల్ అడ్వెంచర్ క్యాంపు 2024 కొరకు హిమాచల్ ప్రదేశ్ కు ఎంపికైనట్లు సుల్తాన్పూర్ జేఎన్టీయూ ప్రిన్సిపల్ జి. నరసింహ తెలిపారు. అందులో సంగారెడ్డి జిల్లా పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూ నుంచి సివిల్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి డి. వంశీ ఎంపికైనట్లు పేర్కొన్నారు.సుల్తాన్పూర్ జేఎన్టీయూ క్యాంపస్ నుండి విద్యార్థులు ఎంపిక కావటం పట్ల ప్రిన్సిపల్ అభినందించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి, ,నవంబర్14(వుదయం ప్రతినిధి): కంగ్టి మండలం రాసోల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్ తండ్రి గుండెరావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకొని గురువారం నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సాయ గౌడ్, మాజీ సర్పంచ్ సాయిలు, నవీన్ పాటిల్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నూతన మస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ తయారీ



కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (వుదయం) కరీంనగర్ నగరపాలక సంస్థ లో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన అద్భుత మస్టర్ ప్లాన్ త్వరలోనే ప్రజలకు అందిస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో భవిష్యత్తు 30 ఏళ్ళకు సరిపడేలా నూతనంగా తయారు చేసిన మస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మ్యాప్ ను గురువారం రోజు మున్సిపల్ కార్యాలయంలో మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. రూపొందించిన డ్రాఫ్ట్ మ్యాప్ డిజైన్ ను టౌన్ ప్లానింగ్ అధికారితో కలిసి పరిశీలించి ప్లాన్ లో పొందు పరిచిన సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారికి మస్టర్ ప్లాన్ పై పలు సలహాలు సూచనలు చేశారు. ప్రజలకు అనువైన మార్పు చేర్పుల పై ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ గతంలో రూపొందించిన మస్టర్ ప్లాన్ లో ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అనువుగా సౌకర్యవంతంగా ఉండేలా నూతన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మ్యాప్ డిజైన్ ను తయారు చేశామని తెలిపారు. గతంలోనే నూతన మాస్టర్ ప్లాన్ తయారీ కోసం ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, మేధావులతో ఎన్నో చర్చలు జరిపి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా నూతన మస్టర్ ప్లన్ తయారీకి పునాదులు వేశామన్నారు. నగరపాలక సంస్థ లో విలీన మైన ఎనిమిది గ్రామాలతో సహా కొత్త మస్టర్ ప్లాన్ ను రూపొందించామని తెలిపారు. రాబోయే ముప్పది సంవత్సరా భవిష్యత్తు తరాల కోసం ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ప్రజలందరికీ అనువుగా ఉండేలా మస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మ్యాప్ రూపొందిచామని స్పష్టం చేశారు. గురువారం రోజు డిజైన్ మ్యాప్ ను పూర్తిగా పరిశీలించి పలు మార్పులు చేర్పుల పై టౌన్ ప్లానింగ్ అధికారికి సలహాలు సూచనలు చేశామని తెలిపారు. ప్రజలు అన్ని రకాల నిర్మాణాలు చేస్కునేలా ఎలాంటి ప్రదేశంలో ఉన్న వాటికి అధికారికంగా అనుమతులు లబించేలా నూతన మాస్టర్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. త్వరలోనే నూతన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ మ్యాప్ పై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు, స్టేక్ హెూల్డర్స్ తో త్వరలోనే సమావేశమై మాస్టర్ ప్లాన్ తయారీ పై సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. గతంలో ముప్పది సంవత్సరా క్రీతం తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లో అనేక రకాల లాండ్ యూజ్ చూపించి తయారు చేయడం వల్ల మాస్టర్ ప్లాన్ ప్రజలకు అనువుగా లేగ చాలా ఇబ్బందులు సమస్యలు వచ్చాయని గుర్తు చేశారు. అలాంటి ఇబ్బందులు భవిష్యత్తు తరాలకు రాకుండ ప్రజలు వారి స్థలాల్లో ఎది నిర్మాణం చేయాలన్న అధికారికంగా అనుమతులు లబించేలా కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించే ప్రయత్నంలో సఫలీకృతం చెందామన్నారు. గతంలో చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూజ్ అని రకరకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. వారికి సొంత స్థలం ఉన్నప్పటకీ ఎలాంటి నిర్మాణాలు చేస్కోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వద్దకు, అధికారుల వద్దకు తిరిగి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వారు ఎక్కడికి వెల్లకుండా నగరపాలక సంస్థ పరిదిలో వారికి ఉన్న పత్రాల ద్వారా సులభంగా అనుమతులు లబించేలా మాస్టర్ ప్లాన్ లో చర్యలు తీస్కుంటున్నామని తెలిపారు. దీంతో భవిష్యత్తు తరాలు ఎలాంటి చికాకు, చింతలు లేకుండ నిర్మాణాలు కొనసాగించే అధికారం వారికి లబిస్తుందని అన్నారు. గతంలో కమర్షియల్ నిర్మాణాలు చేపట్టాలంటే లాండ్ యూజ్ డెసిడెన్షియల్ గా ఉండేదని దాన్ని కమర్షియల్ కు మార్చేందుకు ప్రభుత్వాల వద్దకు వెల్లే పరిస్తితి ఉండేదని గుర్తు చేశారు. అలాంటి ఇబ్బందులు రాకుండా నూతన మాస్టర్ ప్లాన్ లో మిక్స్ ల్యాండ్ తీస్కోని కమర్షియల్ ఆక్టివిటి ఎక్కువ ఉన్న చోట కమర్షియల్ గా తీసుకోవడం జరిగిందని అన్నారు. గత మాస్టర్ ప్లాన్ లో రోడ్డు లేకపోయిన రోడ్డు చూపించి తక్కవ విస్తీర్ణం ఉన్న రోడ్లను ఎక్కువ విస్తీర్ణం చూపించి చాలా సమస్యలు వచ్చాయని తెలిపారు. కొత్త మాస్టర్ ప్లాన్ లో ప్రణాళిక ప్రకారం ఉన్న స్ట్రక్చర్ ప్రకారం రోడ్లను పొందుపరిచి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీస్కున్నామని తెలిపారు. కొత్త మాస్టర్ ప్లాన్ లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు, కట్టడాలకు ప్రోత్సాహం లేకుండా ఒక అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రజలకు త్వరలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన: పుట్ల శ్రీనివాస్



చిట్యాల నవంబర్ 14(వుదయం ప్రతినిధి)బీ నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ కార్యాలయం సిబ్బంది రికార్డ్స్, రోగులకు ఇచ్చే మందులను పరిశీలించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ వైద్య సేవలకు సంబంధించినటువంటి టాబ్లెట్స్ ను ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా టీబి బీపీ షుగర్ లాంటి దీర్ఘకాలిక రోగులకు మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలని అలాగే ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆరోగ్య కేంద్రం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో డా ఈసం వెంకటేశం, డా సత్య నరేష్,భవాని వెంకటరమణ,విజయ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ప్రత్యేక సదనంలో బాలల దినోత్సవం...




కుత్బుల్లాపూర్, నవంబర్ 14,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రత్యేక బాలుర సదనంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథారిటీ, పి.అరుణ కుమారి మాట్లాడుతు బాలాలు మంచి సత్పవర్తనతో మెదగాలని, ఉన్నంత చదువులతో రాణించాలని సూచించారు. ప్రభుత్వం బాలురులని తీర్చిదిద్దేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వారికి పండ్లను పంపిణి చేసి పదవ తరగతి, ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గౌతమి, డిప్యూటీ ఎస్పీ కాశీ విశ్వనాథ్, ఎస్ఐ కృష్ణ, ప్రభుత్వ సిబ్బంది, ఉమేష్ రవికాంత్, సురేష్, శ్రీనివాస్, సంధ్య, గీత తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు



చిట్యాల నవంబర్ 14(వుదయం ప్రతినిధి)బీ రైతులకు సకాలంలో వర్షాలు రాక, రైతు బంధు ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండల పర్యటనకు గురువారం నాడు విచ్చేసిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి ని ఆయన కలిసి, రైతుల సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎలాంటి సాగు నీటి వసతి లేని చిట్యాల మండల రైతులకు కరువు కాటకాలు శాపంగా మారాయి అని అన్నారు. ఖరీప్ లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో వరి ధాన్యం పండించే రైతులు, నీటి సౌకర్యం లేకపోవడంతో, కేవలం ఒక ఎకరం భూమిలోనే వరి పంట వేయడంతో ధాన్యం తక్కువగా వచ్చిందని చెప్పారు. రైతు పెట్టుబడి కి ఇవ్వవలసిన రైతు బంధు డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల రైతాంగం అనేక అప్పుల పాలు అవుతున్నారని, ఈ విషయం లో కలెక్టర్ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి రైతుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. మండలంలో ధాన్యం దిగుబడి లేకపోవడం కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం మండల అధ్యక్షు, కార్యదర్శి లు లడే రాములు, ఐతరాజు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు 12 డెస్క్ బెంచీలు అందజేత



చిట్యాల నవంబర్ 14(వుదయం ప్రతినిధి) నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు 12 డెస్క్ బెంచీలను లైన్స్ క్లబ్ నల్గొండ స్నేహ వారు అందజేశారు అనంతరం పాఠశాలను సందర్శించి భవిష్యత్తులో అవసరాలు బట్టి మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు ముఖ్యంగా ఉత్త పద్మా జితేందర్ రెడ్డి,హరి పద్మలత,వెంకటేశ్వర్లు రెండు బెంచీల చొప్పున నర్సింహారెడ్డి అరుణ గోలి రజిని అమరేందర్ రెడ్డి వి యాదయ్య దుబ్బాక గీతా వెంకట్ రెడ్డి అజ్మీర్ చందూలాల్ ఒక్కొక్క బెంచి చొప్పున 12 బెంచ్ లను అందజేశారు లైన్స్ క్లబ్ స్నేహ ప్రెసిడెంట్ సరళ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామం కాబట్టి ఈరోజు బెంచి లను పాఠశాలకు అందజేయడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు నగదు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్ ప్రధానోపాధ్యాయులకు గుప్తా రామ్మోహన్ బాచుపల్లి హేమలత ప్రత్యూమ్ రెడ్డి ప్రదీప్ కుమార్ యానాల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ లో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలి...

### విద్యార్థిని ఆత్మహత్య బాధాకరం...
### ఆర్జీయూకేటీలో మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తాం....
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...



నిర్మల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) విద్యార్థి ఆత్మహత్య చాలా బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆర్జీయూకేటీ బాసర కళాశాల సమావేశ మందిరంలో వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తో కలిసి ఆమె 17 కమిటీల విద్యార్థులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులంతా సానుకూల దృక్పథంతో ఉండాలని ఉండాలని, సమస్యలు ఏమైనా ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కష్టపడి చదివి 10/10 సాధించి ట్రిబుల్ ఐటీ లో ప్రవేశాలు పొందారని, ప్రతిభ చూపి కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. గతంలో ఇక్కడ చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. బాసర ట్రిబుల్ ఐటీ కి మంచి గుర్తింపు ఉందని విద్యార్థులంతా ఐక్యమత్యంతో ఉండి ఉన్నతంగా ఎదిగి గుర్తింపును నిలబెట్టాలని కోరారు. అనంతరం స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్ లో గల ఆడిటోరియంలో పియుసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. మనిషి జీవితంలో హెచ్చుతగ్గులు ఉంటాయని, ధైర్యంగా అధిగమించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. నూతన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేసే విధంగా మన ఆలోచన విధానం ఉండాలని పేర్కొన్నారు. జిల్లా వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు ప్రొఫైల్ యాప్ ను రూపొందించాలని కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు సూచించారు. ప్రతిభతో రాణించేందుకు తగిన ప్రణాళికలను రచించుకోవాలని పేర్కొన్నారు. మన ఆలోచన విధానమే మనకు మార్పుకు నాంది పలుకుతుందని తెలియజేశారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఒకరికొకరుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకెళ్లాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ గత నెల నుండి తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉద్యోగులు పరిపాలన అధికారులు ప్రభుత్వ సహకారాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కోమల్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి, అసోసియేట్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ నాగరాజు, వివిధ విభాగాల అధికారులు, క్యాంపస్ చీఫ్ సెక్రటరీ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, తహసిల్దార్ పవన్ చంద్ర, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాల మళ్లింపు

### భక్తుల రద్దీ దృష్ట్యా దేవస్థానం వద్ద నుండి వాహనాలకు అనుమతి లేదు
### సీఐ రాం నర్సింహారెడ్డి



ధర్మపురి నవంబర్ 14(వుదయం విలేకరి): కార్తీక పౌర్ణమి సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తులకు ఆసౌకర్యం కలవకుండా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దేవస్థానం నుండి వాహనాలకు అనుమతి లేదని సీఐ రాం నరసింహ రెడ్డి తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీనర సింహస్వామి దర్శనానికి, గోదావరి స్నానానికి భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుంది కావున బ్రాహ్మణ సంఘం, ఇసుక స్తంభం, నంది చౌరస్తా, వైశ్య సత్రం ల నుండి వాహనాలు టెంపుల్ వైపునకు అనుమతిం చబడవని,వాహనాలలో వచ్చిన భక్తులు తమ యొక్క వాహనాలను నంది చౌరస్తా,కూరగాయల మార్కెట్ వద్ద, హరిత హెూటల్ ప్రక్కన, మంగల్ ఘాట్ వద్ద, బ్రాహ్మణ సంఘం వద్ద ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ స్థలాలలో వారి యొక్క వాహనాలను పార్కింగ్ చేసుకొని దైవదర్శనానికి,గోదావరి స్నానా నికి కాలినడకన వెళ్లాలని భక్తులకు సూచించారు. భక్తులు పోలీస్ వారికి సహకరించాలని అన్నారు.

## చిట్టి పొట్టి సన్న రకం వంగడంతో అధిక దిగుబడి

### చిట్టి పొట్టి సన్నరకం పై క్షేత్ర ప్రదర్శన



ధర్మపురి నవంబర్ 14(వు దయం విలేకరి): చిట్టి పొట్టి సన్న నరకం వంగడంతో అధిక దిగుబడి తో పాటు అన్ని వాతావరణ పరిస్థితులని రోగాలను తట్టుకుంటుందని ధర్మపురి శ్రీ సత్యనారాయణ ఫెర్టిలైజర్స్ ప్రోప్రైటర్ శ్రవణ్ కుమార్,జినెక్స్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. మండలంలోని నక్కలపేట్ గ్రామంలో గురువారం భూక్యా శ్రీనివాస్ నాయక్ రైతు పొలంలో జీనేక్స్ సీడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో చిట్టి పొట్టి అనే సన్న రకం పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా దీనినీ 300మంది రైతులు వచ్చి సందర్శించి మంచి మేలు అయినా సన్న రకం అని తెలిపారు. చిట్టి పొట్టి సన్న రకం ఎత్తు తక్కువ పెరగటం వల్ల రోగాలను తట్టుకొని,గాలి,వానలకి పడి పోకుండా ఉండటం వల్ల అధిక దిగుబడినిస్తుందని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు టీఎస్ఎం రాజశేఖర్,ఫీల్డ్ స్టాఫ్ కరుణాకర్,శివకుమార్,శివ, డిస్ట్రిబ్యూటర్ శ్రీ సత్యనారాయణ ఫెర్టిలైజర్స్ శ్రావణ్ కుమార్,సబ్ డీలర్లు, సహానిత్ ఫర్టిలైజర్స్ సందీప్,హనుమాన్ ఫర్టిలైజర్స్ ఆదేపు శ్రీనివాస్,చుట్టూ పక్క గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చేర్యాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

పాలకుర్తి, నవంబర్ 14(ఎ.ఎం.ఎస్): చేర్యాల పట్టణ కేంద్రంలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదు

పినపాక, నవంబర్ 14(ఎ.ఎం.ఎస్): కులగణన పేరిట కళ్యాపన మినహా నిరుపేదలకు ఒరిగిందేమీ లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి. సీతాలక్ష్మి ప్రభుత్వాన్ని ఘాటుగా విమర్శించారు. స్థానిక బిఎస్ రామయ్య భవన్లో ఐద్వా మండల కార్యదర్శి పొడుపు కంటి సమ్మక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సర్వే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కతోవ పట్టిస్తున్నారని అన్నారు.

## సహకార సంఘ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**సహకార సంఘం వారోత్సవాలు**
**జెండా ఆవిష్కరణ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



ధర్మపురి నవంబర్ 14(వుదయం విలేఖరి):71వ అఖిల భారత సహకార సంఘ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ధర్మపురి సహకార సంఘం అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సంగ కార్యాలయ ఆవరణ లో సహకార జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార వారోత్సవాలు 14 నుండి 20 వ తేదీ వరకు జరుగుతాయని ఈ వారోత్సవాల సందర్భంగా సంఘ పరిసరాల పరిశుభ్రత, డిపాజిట్ల సేకరణ వంటి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం ,డైరక్టర్లు పెరుమాండ్ల ఎల్లాగౌడ్,కుమ్మరి రవి,సంఘం సీఈఓ అయ్యోరి రాజేశ్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మరియు ఉద్యోగుల పై దాడిని ఖండించిన జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14 ( వుదయం ):వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐ.ఏ.ఎస్ మరియు కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , ఇతర అధికారులపై లగిచర్ల గ్రామంలో జరిగిన దాడికి నిరసనగా గురువారం జగిత్యాల జిల్లా సముదాయము లో జే.ఏ.సీ ఆద్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాకు విచ్చేసిన తెలంగాణ ఉద్యోగ జెఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వికారాబాద్ కలెక్టర్ , సిబ్బందిపై జరిగిన దాడి చాలా బాధాకరమని, ప్రభుత్వం ద్వారా ఫార్మా కంపెని కొరకు భూసేకరణ కొరకు వెళ్లిన ఉద్యోగులపై దాడి చేయడం చాలా బాధాకరమని ఇట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలిపినారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి దిగడం వలన ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తాయి కనుక ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే దోషులను శిక్షించాలని కోరినారు.జిల్లా విచ్చేసిన జే ఏ సి చైర్మన్ ముందుగా జగిత్యాల జిల్లా టి ఎం జి ఓ నాయకులు , జెఏసి నాయకులు ఘన స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు అనంతరం టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రెసా అధ్యక్షులు యం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం హరి అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏఒ హన్మంతరావు, పిఆర్టియు అధ్యక్షులు బోయిన్పల్లి అనందరావు, టిజిఒ సహధ్యక్షులు రవిబాబులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై మరియు రెవెన్యూ ఉద్యోగులపై జరిగిన దాడి ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని మరియు ఉద్యోగుల భద్రత ను ప్రశ్నించే విధంగా ఉందని ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మరియు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకు పోవడమే కాకుండా, ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన ఆదేశాలను అమలు చేయడంలో ప్రత్యేక పాత్ర పోషించడం జరుగుతుంది ఇట్టి చర్యను ఖండించినారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓస్ మరియు జే.ఏ.సీ తరపున కరీంనగర్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాగి శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు, టిజిఒ జిల్లా కార్యదర్శి మామిడి రమేష్ టీఎన్జీవో నాయకులు అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, షాహిద్ బాబు, రవిచంద్ర, రవీందర్, మహమూద్, రాజశేఖర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, హరి ప్రసాద్, భువనేశ్వర్, కుమారస్వామి, సురేందర్, భాస్కర్, శ్రీనివాస్, మురళి, చంద్రిక, మమత, శైలజ, విజయలక్ష్మి, అర్చన, నాగరాజు, సురేందర్ నాయక్, పూర్ణచందర్, ఆనంద్,రవి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య, ముజాహిద్ ఖాన్, అరుణ, అజీం, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అల్ఫోర్స్ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు





జగిత్యాల ప్రతినిధి నవంబర్ 14 ( వుదయం ):పిల్లలు సంతోషానికి మూలం అని మరియు వారి ద్వారా కలిగేటువంటి సంతోషం ఎనలేనిదని పాఠశాలల నిర్వాహకులు జాతీయ బాలలదినోత్సవాన్ని మరియు పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకొని స్థానిక , శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్.. క్రిష్ణానగర్లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నోస్కూల్లో మరియు విద్యానగర్ లోని ఆల్ఫోర్స్.. స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులు మాట్లాడుతూ నేడు మన భారతదేశంలో బాలల దినోత్సవాన్ని చాలా గొప్పగా ప్రేమా ఆప్యాయతలు విరజిలేటట్లుగా నిర్వహించుకుంటారని తెలుపుతూ బాలల ద్వారా లోకంలో సంతోషం వెల్లువిరుస్తుందని చెప్పారు. బాలల దినోత్సవం పిల్లలకు ఒక గొప్ప పండుగ అని మరియు ఈరోడిన వారు అనేక రకమైన వినోదాత్మక కార్యక్రమాలు చేస్తారని మరియు సంభరాలు జరుపుకొని ఉత్సాహానికి నాందిపలుకుతారని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో బాలల వికాసానికై సమయం వ్యచించాల్సిన అవసరం ఎంతగానో ఉందని వారు చెప్పారు.భారతదేశానికి జవహర్లాల్ నెహ్రూ గారు చేసిన సేవలు ఎంతో విశిష్టమైననని మరియు భారతదేశానికి ప్రపంచం వ్యాప్తంగా ఎనలేని గుర్తింపుని తెచ్చిందని గుర్తు చేస్తు వారి సేవలను స్మరించుకున్నారు. వారు అనుసరించిన వైఖరి, విధానాలు ఇతర దేశాలకు మార్గదర్శకంగా ఉన్నాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచిస్తు తల్లిదండ్రులు సైతం వారి పిల్లల అభిష్టం మేరకు కార్యక్రమాలను నిర్వహించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ముందుకు సాగాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి చాచా నెహ్రూ బాలల నెహ్రూ, పిల్లలం దేవుళ్ళం చల్లని వారే, గుమ్మాడి గుమ్మాడి, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి మరియు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి. వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేసి ఉత్సాహపరిచారు. అదేవిదంగా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడానికై పలు క్రీడా పోటీలు నిర్వహించి నూతనోత్సహాన్ని నింపారు.

# అభ్యర్థులు పరీక్ష రోజు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

**గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు కేటాయించిన పరీక్ష కేంద్రాలను పరీక్షకు ఒకరోజు ముందే చూసుకోవాలి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



నల్లగొండ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): గ్రూప్ -3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను పరీక్షకు ఒకరోజు ముందే చూసుకోవాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రూప్ -3 పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష రోజు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. ఈనెల 17, 18 రెండు రోజులు గ్రూప్-3 పరీక్షలు ఉంటాయని, నల్గొండ జిల్లాలో నల్గొండ, మిర్యాలగూడ పట్టణాలలో గ్రూప్-3 పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నల్గొండలో 60, మిర్యాలగూడలో 28 ,మొత్తం 88 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 28,353 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. 17వ తేదీ ఉదయం పేపర్ -1

10 గంటలకు ప్రారంభమై 12-30కు ముగుస్తుందని, మధ్యాహ్నం పేపర్-2 మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై 5.30 గంటలకు ముగుస్తుందని తెలిపారు. 18వ తేదీ ఉదయం మాత్రమే పరీక్షలు ఉంటాయని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని ఆయన చెప్పారు. గ్రూప్ -3 పరీక్షలు రాసే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకు ముందే పరీక్ష కేంద్రానికి రావాలని, ఇందుకు తగ్గట్టుగా ముందే రవాణా సమయాన్ని, సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని, అంతేకాక అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చిన తర్వాత బయోమెట్రిక్ ఇవ్వవలసి ఉంటుందని, దీనికి కూడా సమయం పడుతుందని ,అందువల్ల అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు రావాలని ఆయన కోరారు.ప్రభుత్వం తరఫున గ్రూప్ -3 పరీక్షలకు ప్రత్యేకించి ఎక్కువ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు గ్రూప్-3 పరీక్షల సక్రమ నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు ప్రధాన గేట్లు మూసివేయడం జరుగుతుందని, అందువల్ల అభ్యర్థులు గంట ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్ తో పాటు, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్పోర్టు ,లేదా ఇతర ఫోటో కలిగిన గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని తప్పనిసరిగా గుర్తింపు కోసం తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, లాగర్థమ్స్, వాలెట్లు,లూజ్ సీట్లు వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు నల్గొండ, మిర్యాలగూడ పరీక్ష కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా, జిరాక్స్ కేంద్రాలను మూసి వేయడం జరుగుతుందని, ఆరోజు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధిస్తామని వెల్లడించారు. గ్రూప్ -3 పరీక్షల సక్రమ నిర్వహణకు ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాటు చేయాలని, మున్సిపల్ శాఖ తరఫున అభ్యర్థులకు సరైన తాగునీరు ఏర్పాటు చేయాలని, కేంద్రాల పరిధిలో శానిటేషన్ నిర్వహించాలని, ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను నడపాలని, పరీక్ష జరిగే సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే రూట్లను, జోన్లను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీజీపీఎస్ సి నుండి వచ్చిన రీజినల్ కో-ఆర్డినేటర్లు, పరిశీలకులు సైతం గ్రూప్-3 పరీక్షలు నిర్వహణను పరిశీలిస్తారని ఆయన వెల్లడించారు. అదనపు ఎస్పి రాములు నాయక్ మాట్లాడుతూ గ్రూప్- 3 పరీక్షల సందర్భంగా జిల్లాలో 17 ,18 రెండు రోజులు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, ఎవరైనా పరీక్షలు నిర్వహణకు ఇబ్బంది కలిగించిన, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినా గట్టి చర్యలు తీసుకుంటామని, తెలిపారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ పి .అమరేందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రీ కే గ్రామంలో లాహుజి వస్తాద్ సాల్వే. 230 వ జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్ 14 వుదయం విలేఖరి మండలంలోని ఉమ్రికే గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు లాహుజి వస్తాద్ సాల్వే. 230 వ జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యుడు చిలింకర్ శంకర్ మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి స్వతంత్ర సమర పోరాటంలో పెళ్లి చేసుకోకుండా స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి చివరికి అయినా పేరు కూడా స్వతంత్ర పోరాటంలో లేదు కావున ఇకనైనా ప్రభుత్వాలు గుర్తించి మహారాష్ట్రలో పెద్ద ఎత్తున ఇతని యొక్క జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు కావున అన్ని నేతలతో ఈ యొక్క లాహుజి వస్తాద్ సాల్వే. 230 వ జయంతిని పురస్కరించుకొని అధికారికంగా భారతదేశంలో సెలవు ఇయ్యాలని మేము మా గ్రామస్తుల తరఫున కోరుతున్నాము ఈ కార్యక్రమంలో చిలింకర్ శంకర్, శ్రావణ్ బాలాజీ లక్ష్మణ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయుల అయిన శుభవేళ.



బాసర నవంబర్ 14 ( వుదయం ప్రతినిధి) విద్యార్థులే ఉపాధ్యాయుల అయిన శుభవేళ..నేడు బాలల దినోత్సవ సందర్భంగా మా జెడ్ పీ ఎస్ ఎస్ ముదోల్ పాఠశాల (బాలికల) పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నాము . నేడు పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి మిగతా తరగతులకుచక్కగా పాఠా లు బోధించినారు. బాలల దినోత్సవ శుభవేళ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా విద్యార్థిని కీర్తన వ్యవహరించారు. నేడు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించినారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉపన్యాసాలు బాలల దినోత్సవ సందర్భంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గీతా మేడం బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, మన మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ గారి జన్మదిన మును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపినారు నెహ్రూ గారికి బాలలంటే అమితమైన ప్రేమ అని తన జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకోవాలని నేటి బాలురే రేపటి పౌరులను తెలిపినారు . దేశాభివృద్ధిలో చాచా నెహ్రూ గారు అవిరాళంగా కృషి చేసి నారు . ఉపాధ్యాయులు బాలలదినోత్సవం గురించి వివరించినారు. బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.నేడు బాలల ప్రధానోపాధ్యాయులుగా కీర్తన ఉపాధ్యాయులుగా అనిత, విద్యార్థి, వైష్ణవి, , ఎస్ నందిని, టి నందిని, శ్లోక ,నవనీత, వర్ష, గంగా, రాధిక, పూజ, శైలజ, గంగాసాగర, యమునా, లక్ష్మి, త్రిష,శరణ్య, లు గా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గీతా మేడం %ూ%.కవిత , స్వర్ణలత, అంజుం పర్వీన్, శాయిదా మేడం, నీరజ ,కవిత యాదవ్, కొక్కుల గంగాధర్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో నర్సంపేట బాలికల పాఠశాల విద్యార్థులు.

**విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించిన ప్రిన్సిపాల్ పోడం కాంతారావు.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 14.ది. 13.11.2024 నాడు ఓ సిటీ మైదానంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల నర్సంపేట నుండి వాలిబాల్ పోటీలో పాల్గొన్న కుమారి. డి. సాయి స్నేహ (17 సంవత్సరాలు లోపు) బాలికల విభాగం నుండి, మరియు ఖో ఖో బాలుర విభాగం నుండి కుమార్. పి. శివరాం ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కావడం జరిగింది.ఈ ఎంపిక కావడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు కందుల. స్వామి మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ పోవడం కాంతారావు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ పో డెం. కాంతారావు మాట్లాడుతా చదువుతో పాటు శారీరక, మానసికంగా దృఢత్వం గా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం అని తెలియజేసారు. ఈ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఇచ్చే యోగ్యతా పత్రాలు విద్యార్థులకు భవిష్యత్ లలో కూడా ఉపయోగ పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి. అరుణ కుమారి, బి. రాజేష్, యస్. వాణి, షౌరి అసంతిన, బి. సురేష్ కుమార్, రవీందర్ రెడ్డి, బి. రాజమౌళి, సుజాత, నిర్మల, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ దేవాపూర్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





కాసిపేట నవంబర్ 14 (వుదయం విలేకరి) జడ్పీహెచ్ఎస్ దేవాపూర్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులతో ఉపన్యాస, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు విద్యార్థులు చేసిన వివిధ రకాల నృత్యాలు ఎంతో అలరించాయి. అలాగే పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవటం జరిగిందని తెలిపారు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రమేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావితరాలు అని భావితరాన్ని ముందుకు తీసుకోని వెళ్ళే భాద్యతవారి పై ఉందని కావున ప్రతి విద్యార్థి జవహరలాల్ నెహ్రూ స్ఫూర్తితో మంచి పరిపూర్ణత కల్గిన వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేషబాబు, అంజాద్ పాషా, లచ్చన్న, రాజేష్, రమణయ్య, సులోచన, రాజేష్, కృష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలి.....

ఖమ్మం, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# విద్యార్థులందరూ ప్రయోజకులై దేశానికి సేవ చేయాలి...

: బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు.



కుత్బుల్లాపూర్, నవంబర్ 14,(వుదయం ప్రతినిధి ), విద్యార్థులందరూ భవిష్యత్తులో ప్రయోజకులై దేశభక్తి కలిగి నిస్వార్థమైన దేశ సేవ చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ దాసి నాగరాజు ఆకాంక్షించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిజాంపేటలోని రాయల్ మోడల్ స్కూల్ లో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పిల్లలకు ఆటవిడుపు ఎక్కువ ఉండేదని, మానసిక ప్రశాంతత కూడా పిల్లలకు ఎక్కువ ఉండేదని, ఆధునిక సమాజంలో తల్లిదండ్రులు పిల్లలపై వయసుకు మించిన విద్యాభారాన్ని పెట్టడంవల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా అలసిపోతున్నారని తల్లిదండ్రులు వారి కోరికలను పిల్లలపై రుద్దకుండా వారిలోని సృజనాత్మకతను ప్రతిభను ఏరంగంలో కనపరుస్తున్నారో ఆ రంగంలోనే వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు కనబడతాయని తెలిపారు. విద్యా సంస్థలు పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు కృషి చేయాలని వారిలో ధైర్యం ఏర్పడుతుందని చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడకుండా మానసిక దృఢత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాయల్ మోడల్ స్కూల్ యాజమాన్యం చక్కని కార్యక్రమాలను రూపొందిస్తున్నందుకు వారిని అభినందించారు. అనంతరం స్కూల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో రాయల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.ఝాన్సీ రాణి, వైస్ ప్రిన్సిపాల్ కె.పర్వీన్, నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు కిరణ్, జానీ, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న అఘోరి



పాపన్నపేట, నవంబర్ 14, ప్రసిద్ధ ఏడుపాయల శ్రీ వర దుర్గా మాతను అఘోరి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అఘోరి కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం అఘోరి మాట్లాడుతూ దేవాలయాలపై, మహిళలపై జరుగుతున్న దాడులు, గోహత్యలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

# లాహుజి వస్తాద్ సాల్వేను ఆదర్శంగా తీసుకోవాలి

## కోలూర్ లో జయంతి వేడుకలు



నిర్మల్ జిల్లా తానూర్ మండలం నవంబర్ 14 వుదయం విలేఖరి మండలంలోని కోలూర్ గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు లాహుజి వస్తాద్ సాల్వే. 230 వ జయంతి వేడుకల్లో భాగంగా ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యుడు వాఘ్మరే బాబు రావు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి స్వతంత్ర సమర పోరాటంలో పెళ్లి చేసుకోకుండా స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి చివరికి అయినా పేరు కూడా స్వతంత్ర పోరాటంలో లేదు కావున ఇకనైనా ప్రభుత్వాలు గుర్తించి మహారాష్ట్రలో పెద్ద ఎత్తున ఇతని యొక్క జయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంటారు కావున అన్ని నేతలతో ఈ యొక్క లాహుజి వస్తాద్ సాల్వే. 230 వ జయంతిని పురస్కరించుకొని అధికారికంగా భారతదేశంలో సెలవు ఇయ్యాలని మేము మా గ్రామస్తుల తరఫున కోరుతున్నాము ఈ కార్యక్రమంలోకమిటి అధ్యక్షులు బాబురావు వాఘ్మారే ఉపాధ్యక్షులు లక్ష్మన్ జుకిరేఖర్ మాజి సర్పంచ్ తులసిరామ్ మరియు కమిటి సభ్యులు దిగంబర్. వికాస్. రవి. సుధాకర్. దిగంబర్. విలాష్. శ్రవణ్. నగేష్ .

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

## మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య



బెల్లంపల్లి, నవంబరు14 (వుదయం ప్రతినిధి)విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంపెట్టాలని తాండూర్ మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని మహాత్మా జ్యోతి బాపులే, ఎస్సి బాలుర వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలోకి వెళ్లి మధ్యాహ్న భోజనంతో పాటు సరుకులను పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యాబోధన పకడ్బందీగా చేయాలన్నారు. విద్యార్థుల సౌకర్యాలపై ప్రిన్సిపాళ్లను ఆడిగితెలుసుకున్నారు. కాలం చెల్లిన ఔషధాలను (మందులు) ఒక నెల ముందుగానే గుర్తించి వాటిని వాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏ ఎన్ ఎం లకు సూచించారు. అనంతరం తాండూర్ గ్రామ పంచాయతి యందు జరుగుతున్న సమగ్ర సర్వేను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలనీ ఎన్యుమరేటర్లను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ వెంట మండల పంచాయతి అధికారి జి.అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి దివాకర్, ఉదయ్ రాం ప్రసాద్, సూపర్వైజర్ నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుటుంబం లో ఉంటూ బిఆర్ఎస్ పాట పాడుతున్న ఎంఎల్ఏ యాదయ్య

## చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట్ మండల్ నీకార్ సైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆవేదన



చేవెళ్ల ,నవంబర్14(వుదయం ప్రతినిధి): పార్టీ కోసం 10 సంవత్సరంలు వావ్ రాత్రులు కేసులను ఎద్దురోడ్డి జండా భుజాన వేసుకొని తెలంగాణ లో అధికారం లోకి తీసుక రావటానికి నీకార్ సైనా కార్యకర్తలు అని మరువొద్దు! సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలను గుండెలో పెట్టుకొని చూసుకొంటాము అన్నారు. బిఆర్ఎస్ నుంచి వొచ్చిన ఎంఎల్ఏ యాదయ్య నాబుపేట్ మండల్ కాంగ్రెస్ "మార్కెట్ కమిటీని" బిఆర్ఎస్ మార్కెట్ కమిటీ గా మార్చిండు!ఇందిరమ్మ కమిటీలో కూడ ఈగుంపే ఉంటది బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వొచ్చిన యాదయ్య కాంగ్రెస్ కుటుంబం లో ఉంటూ బిఆర్ఎస్ పాట పాడుతున్నాడు అనటానికి సాక్షం నవాబుపేట్ మండల్ నూతన మార్కెట్ కమిటీ గుంపు టీమే యాదయ్య పార్టీ మారి ఇప్పటి వరకూ కార్యకర్తలతో కలిసి మాట్లాడిన దాఖలాలు లేవు వారికీ అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ వారికి కావాలి కార్యకర్తల గోడు వారికి పట్టదు కావున దయచేసి అధిష్టానము లోని పెద్దలు రాహుల్ గాంధీ , మల్లికార్జున్ కార్గే , సీఎం ,మంత్రులు, పీసీసీ వర్యులు అందరు కార్యకర్తల గోడు పట్టించుకొని న్యాయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో పెను ప్రమాదంలో పడి మనుగడలో లేకుండా పోతుంది

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్...



కుత్బుల్లాపూర్, నవంబర్ 14,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ సాబెర్ అలి అధికారులతో కలిసి 21వ డివిజన్ పరిధిలో సాయి నగర్ ఆర్జికే కల్వర్టు నుండి దుర్గమ్మ ఆలయం వరకు 2కోట్ల వ్యయంతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ పై 99లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ పనులను మేయర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సత్యనారాయణ, ఏ.ఈ ప్రవీణ్ కుమార్, డి.ఈ లు నళిని, దాసయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సుకృత, సిబ్బంది, మల్లికార్జున్, సాంబ శివరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు, ఎంటిపి చట్టం నియమాలకు వ్యతిరేకం.!

– జిల్లా జడ్జ్ సిహెచ్ రమేష్ బాబు

అబార్షన్ల సమాచారం ఇచ్చే వారి గురించి రహస్యంగా ఉంచుతాము.!

– హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య



హనుమకొండ, నవంబర్ 14(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గర్భ ధారణ పూర్వ గర్భస్థ పిండ (లింగ నిర్ధారణ) పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా జిల్లా అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం పి . ప్రావీణ్య జిల్లా కలెక్టర్, హనుమకొండ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో చట్ట అమలు తీరును, చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన కేసులు మరియు జిల్లాలో బాల, బాలికల నిష్పత్తిని గురించి సమీక్షించడం జరిగింది. లింగ నిర్ధారణ ద్వారా పుట్ట బోయే బిడ్డ అమ్మాయని తెలుసుకుని అబార్షన్ కు పాల్పడే డాక్టర్లు, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డెకాయ్ ఆపరేషన్ లు నిర్వహించి ఇలాంటి చట్ట విరుద్ధమైన పనులు చేసే వారిని గుర్తించాలని, ఇప్పటికే నమోదైన కేసులను ఫాలోఅప్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య సూచించారు. ఇప్పటికే ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లతో పాటు ఫిర్యాదు చేయడానికి సఖి వన్ స్టాప్ సెంటర్, టోల్ ఫ్రీ నెంబర్, 181 ను కూడా ప్రాచుర్యంలోకి తేవాలన్నారు. సెంటర్లను తరచుగా తనిఖీ చేయాలన్నారు. పోలీస్ మరియు ఇతర విభాగాల సమన్వయంతో పనిచేయాలన్నారు. సెంటర్ వారు అప్లోడ్ చేసే రిపోర్ట్లలను పర్యవేక్షించాలన్నారు. .ఈ సమావేశంలో పాల్గొన్న హనుమకొండ జిల్లా ప్రిన్సిపల్ ( ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ ) జడ్జ్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు, ఎంటిపి చట్టం నియమాలకు వ్యతిరేకంగా నిర్వహించే అబార్షన్ల గురించి తెలియజేయడానికి కలెక్టర్ కార్యాలయం, డిఎంహెచ్ఓ కార్యాలయంలో డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమాచారం ఇచ్చే వారి గురించి పూర్తిగా రహస్యంగా ఉంచుతామని, తెలియజేయాలని ప్రోత్సాహకం కూడా ఇవ్వాలన్నారు. అలాగే రైల్వేస్టేషన్లో, బస్టాండ్ లు ఇతర ముఖ్య ప్రదేశాలలో చట్టం గురించి ఉల్లంఘనలకు విధించే శిక్షల గురించి తెలియజేసేలా బోర్డులు ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రత్యేకంగా ఒక మెయిల్ ఐడి క్రియేట్ చేయాలన్నారు. అబార్షన్లు ఏవైనా ఆరోగ్య సమస్యలతో చట్టం అనుమతించిన పరిస్థితుల్లోనే చేయాలన్నారు. అవగాహన కార్యక్రమాల్లో జిల్లా న్యాయ సేవ సాధికార సంస్థ సహకారం తీసుకోవాలన్నారు. ఏ హాస్పిటల్ అయినా ఉల్లంఘనలకు పాల్పడితే తాత్కాలికంగా వాటి లైసెన్స్ ను సస్పెండ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్.ఏ. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి,బన్నూ ఆరోగ్య సేవధ సొసైటి నుండి ఈ వి శ్రీనివాస రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ పి వెంకన్న, డాక్టర్ నవీన్ , జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన మండల వ్యవసాయ అధికారి



బెల్లంపల్లి, నవంబరు14 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండల నూతన వ్యవసాయ అధికారిగా కె సుస్మా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఏవో మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ పరంగ అందవలసిన అన్ని సేవలను అందిస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి కథల పోటీలలో గుండ్రంపల్లి విద్యార్థిని ప్రతిభ




చిట్యాల నవంబర్ 14(వుదయం ప్రతినిధి)బీ నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం గుండ్రంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఎనిమిదవ తరగతి విద్యార్థిని సీమ హన్సిక సాహిత్య అకాడమీ,తెలంగాణ సంగీత నాటక అకాడమీ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కథల పోటీలలో తను రాసిన "సాహసం" కథ బహుమతికి ఎంపిక కావడం జరిగింది పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం నాంపల్లిలో గురువారంనాడు జరిగిన కార్యక్రమంలో సాహితికి వెయ్యి రూపాయల నగదు మెమెంటో సర్టిఫికెట్ కథల పుస్తకాలను తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ పుంజాల అలేఖ్య,ప్రముఖ కవి అంద శ్రీ అందజేశారు అనంతరము హన్సిక మాట్లాడుతూ తనను కథారచనలో ప్రోత్సహిస్తున్న పాఠశాల తెలుగు ఉపాధ్యాయినీ రచయిత్రి డాక్టర్ ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలియజేశారు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాసం శ్రీనివాస్ సాహితీవేత్తలు పెరుమాల ఆనంద్ ప్రముఖ చిత్రకారులు శ్రీనివాస్ తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు బూరు గోపికృష్ణ తదితరులు అభినందించారు.

# నాగారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



సూర్యాపేట, నాగారం నవంబర్ 14(వుదయం)పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ నాగారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. సూర్యాపేట సబ్ డివిజన్ డి ఎస్ పి రవి, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి, ఎస్సై ఐలయ్య, స్టేషన్ సిబ్బంది ఎస్పి కి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. సిబ్బంది యూనిఫాం, పరేడ్ ను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ రిసెప్షన్, పిర్యాదు నిర్వహణ, స్టేషన్ రికార్డ్స్, హిస్టరీ షీట్స్, మండల భౌగోళిక స్థితి, నేరాల నమోదు, కేసుల స్థితిగతులు, కోర్టు క్యాలెండర్, సాంకేతికత మొదలగు వాటిని పరిశీలించారు. అక్రమ రవాణా, అసాంఘి కార్యకలాపాలను నిరోదించాలని సిబ్బందిని ఆదేశించారు. పారదర్శకంగా పోలీసింగ్ ఉండాలి అన్నారు. గంజాయి రవాణా, వినియోగం నిరోదించేలా బాధ్యతగా పని చేయాలని అన్నారు. పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. ఈ సమావేశం లో డి ఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, %ూ×% ఐలయ్య, డి సి ఆర్ బి ఎస్సై యాకూబ్,సీ సీ సందీప్, డి సి ఆర్ బి ఎ ఎస్సై అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



బెల్లంపల్లి, నవంబరు14 (వుదయం ప్రతినిధి)బాలల దినోత్సవం సందర్భంగా తాండూర్ మండలం చౌటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఏ - హిందీ ఉపాధ్యాయురాలు ఈ. సుజాత

పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాలిక ప్రకారం చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులు-దేవదాస్, శిరీశకుమార్, జీవన్ కుమార్, సురేశ్, పాఠశాల ఏఏపీసి చైర్మన్,పోషకులు విద్యార్థులు సుజాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్

## వైసీపీ మాజీ సలహాదారు ఎస్. రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరిక

విజయవాడ నవంబర్ 14 : తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైసీపీ మాజీ సలహాదారు ఎస్. రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరారు. రాజీవ్ కృష్ణతో పాటు పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు సైతం తెలుగుదేశం పార్టీ గూటికి చేరారు. మంత్రి నారా లోకేష్ వారిని పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒకప్పుడు టీడీపీలో కింగ్ మేకర్గా వ్యవహరించారు ప్రముఖ పారిశ్రామికవేత్త పెండ్యాల కృష్ణబాబు అల్లుడు రాజీవ్కృష్ణ. పెద్ద పారిశ్రామికవేత్త అయినప్పటికీ సామాన్య కార్యకర్తలతో కూడా కలసిమెలసి ఉండే స్వభావం ఆయనది. 2012లో వైసీపీలో చేరారు. 2014లో నిడదవోలు నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.తర్వాత 12ఏళ్లుగా కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో పార్టీకి వెన్నుదన్నుగా నిలబడ్డారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. పార్టీ శ్రేణులు, ద్వితీయ స్థాయి నేతల ఒత్తిడితో రాజీవ్కృష్ణ టీడీపీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నారు. రాజకీయంగా పట్టున్న రాజీవ్కృష్ణ చేరికతో టీడీపీకి బలం మరింత పెరిగినట్టేనని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# శబరిమలై దీటుగా నర్సంపేటలో మండల పూజల మహోత్సవాలు.

## మొదలైన 24 వ (చతుర్వింశతి)మండల పూజ మహోత్సవాలు.
## 41 రోజుల పాటు కొనసాగనున్న మహా అన్నప్రసాద కార్యక్రమాలు.

నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 14.నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సంప్రదాయ పద్ధతిలో మండల పూజల మహోత్సవాలతో మొదలుకొని మకర విలక్కు వరకు వివిధ రకాల పూజా మహోత్సవాలను కేరళ శబరిమలై తలపించే విధంగా చేయనున్నట్లు శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా తెలిపారు. గురువారం నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 24 మండల పూజ మహోత్సవ వేడుకలను శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ట్రస్ట్ అధ్యక్షుడు సైపా సురేష్ సెక్రెటరీ చింతల సాంబ రెడ్డి, తో పాటు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ముందుగా గణపతి హోమంతో మొదలైన పూజలు, అయ్యప్ప స్వామికి అష్టాభిషేకాలు చేశారు. ఈనేపధ్యంలో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకుడు దేవేశ్ మిశ్రా బృందం మంత్రోచ్చారణతో ఘనంగా సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 41 రోజుల పాటు కొనసాగనున్న మండల పూజలతో పాటు మహా అన్నప్రసాద కార్యక్రమంతో ఎంతో అందంగా వైభవంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 14 న మొదలైన మండల పూజల మహోత్సవాలు డిసెంబర్ 26 తో ముగియనున్నాయన్నారు. ఈనెల 15 న కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతం, కార్తీకదీపోత్సవం, పడిపూజ ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు.డిసెంబర్ 3 న మహా దివ్య పడిపూజ, పుష్పాభిషేకం ఉంటుందన్నారు. 8 వ తేదీన ఉత్సవ బలి, క్షేత్రబలి, పల్లివేట కార్యక్రమం నిర్వహణ ఉందని చెప్పారు. అదే నెల 9న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మూలవిరాట్ విగ్రహంతో నర్సంపేట పట్టణంలో ఊరేగింపుతో మొదలై మాదన్నపేట మినీ ట్యాంకుబండ్ లో జల క్రీడలు అంబా ఆరాట్టు మహోత్సవం, మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని చైర్మన్ మాధవ శంకర్ గుప్తా వివరించారు. డిసెంబర్ 26 న మండల మహోత్సవాలను వివిధ పూజా కార్యక్రమాలతో నిర్వహణ చేపట్టి మండల పూజల ముగింపు కార్యక్రమం చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారు. అలాగే జనవరి 1వ నూతన సంవత్సరానికి పురస్కరించుకొని దేవాలయంలో పుష్పాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి మహాదివ్య పడిపూజ చేసి మహోత్సవాలను చేస్తామని చైర్మన్ పేర్కొన్నారు.



నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సుమారు 1500 మంది భక్తులు మాలాధారణ చేస్తుంటారని ప్రస్తుతం 470 మంది మాలాధారణ చేపట్టారని ఆయన వివరించారు. నవంబర్ 14 నుండి డిసెంబరు 26 వరకు నిర్వహించే మండల పూజ మహోత్సవాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అనుమతులతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ సింగిరి కొండ మాధవ శంకర్ తెలియజేశారు. 9 న పంబా ఆరాట్ట్ మహోత్సవం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తారు అన్నారు. మొదలైన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం. నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాలము ఈనెల 14 నుండి 26 వరకు నిర్వహించే మండల పూజల మహోత్సవాల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమానికి ఒక ప్రాముఖ్యత ఉన్నది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిరోజు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంపత్ కుమార్ ఆలయ కమిటీ చైర్మన్ తో కలిసి అన్నప్రసాద వితరణ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గంధం నరేందర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఉపాధ్యక్షులుఇరుకు కోటేశ్వర్ రావు, పబ్బా రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల





శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు ప్రధాన కార్యదర్శిగా చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారిగా దొడ్డ రవీందర్, ఉపాధ్యక్షులుగా ఇరుకు కోటేశ్వర్ రావు, పబ్బా రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీరాముల శంకరయ్య, చకిలం కృష్ణమూర్తి, తక్కళ్లపల్లి యుగంధర్ రావు, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బొద్దుల దివాకర్, వజినపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేశ్, బాల్నె సర్వేశం, మిడిదొడ్డి బాబు, భూపతి లక్ష్మీ నారాయణ,బొద్దుల దివాకర్, వజినపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా అనంతుల రామనారాయణ, ముఖ్య సలహాదారులు దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్, శ్రీరాం ఈశ్వరయ్య, దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేశ్, బాల్నె సర్వేశం, మిడిదొడ్డి బాబు, భూపతి లక్ష్మీ నారాయణ, ఆలయ గురుస్వాములు బోట్ల నాగరాజు, యాదగిరి, ప్రచార కమిటీ రాజేంద్రప్రసాద్ రెడ్డి, బీరం నాగిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పంది పంపుల వాగు పై మీనీ రిజర్వాయర్ నిర్మాణం చేయాలి.

### -తుడుందెబ్బ డిమాండ్.

కొత్తగూడ నవంబర్ 14(వుదయం ప్రతినిధి ):మహబూబాబాద్ జిల్లా లోని గంగారం మండల పరిసర ప్రాంతం లో గల పుట్టల భూపతి,తిరుమల గండి గ్రామాల పరిధి సరిహద్దులో గల పంది పంపుల వాగు పై మినీ రిజర్వాయర్ నిర్మాణము చేసి ఉమ్మడి కొత్తగూడ మండల రైతుల కు ప్రజలకు సాగు,తాగు నీరు అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ డిమాండ్ చేస్తుందని తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు.గురువారం కొత్తగూడ మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణములో మండల కన్వీనర్ ఈక విజయ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి మాట్లాడుతూ ఉమ్మడి మండలం లోని వర్షాధారిత పంటల పైన వ్యవసాయం చేస్తున్న రైతులకు నీటి సౌకర్యం కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక నియోజిక వర్గ మంత్రి గారు



ఇట్టి రిజర్వాయర్ నిర్మాణం కోసం శ్రద్ధ వహించి ఈ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా తాగు,సాగు నీరు కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతా%శీ%గం ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలను ఈ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఇక్కడి వ్యవసాయ భూములు మంచి సాగులోకి వస్తాయని అదే విధంగా ఇక్కడి ప్రజలు ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతం ఎంతో సష్యాశామలం అవుతుందుందని తక్షణమే మంత్రి గారు చొర్వ చూపి ఈ ప్రాంత ప్రజల షేయషు కు పాటు పడాలని ఇందుకోసం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలం లోని ప్రజల ను సమాయాత్తం చేసి రిజర్వాయర్ నిర్మాణ డిమాండ్ కోసం సమావేశం ఏర్పాటు చేస్తామని ఇందుకోసం ప్రజాభి ప్రాయ సేకరణ కోసం ఉమ్మడి మండల వ్యాప్తంగా వెళ్తామని తెలియ చేశారు.కార్యక్రమం లో సిద్దబోయిన సంజీవ్,అలెం జంపయ్య,బూర్క పవన్,లు పాల్గొన్నారు.

# హెూలీ ఫ్యామిలీ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

కోదాడ, నవంబర్ 14(వుదయం) స్థానిక హెూలీ ఫ్యామిలీ పాఠశాలలో గురువారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . విద్యార్థులు ఉపాధ్యాయులుగా,మండల విద్యాశాఖ అధికారిగా, జిల్లా విద్యాశాఖ అధికారిగా తమ తమ బాధ్యతలను నిర్వహించటం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.సువర్ణబాబు , ప్రిన్సిపల్ డి.సైదులు యాదవ్, హైస్కూల్ ఇంఛార్జి టి. అంజయ్య , డైరెక్టర్లు జి.నందకిషోర్ ,కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల అభివృద్ధి మౌలిక వసతుల కల్పనకు పరిశీలన

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కాంప్లెక్స్ లోని పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా తీర్చి దిద్దడంలో భాగంగా పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నెత్రుత్వంలో ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్ హైదరాబాద్ అధికారులు పాఠశాలలను పరిశీలించారు. అంతకుముందు ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలల అభివృద్ధికి కావలసిన మౌలిక



వసతుల ఏర్పాట్లకు అవసరమైన అదనపు తరగతి గదుల నిర్మాణం, తరగతి గదుల మరమ్మత్తులు, త్రాగునీరు, మూత్రశాలల ఏర్పాటు చేయుటకు పాఠశాలల వారీగా వివరాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు పాఠశాలను మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుటకు కావలసిన సదుపాయాలపై నివేదిక జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ ఇ .ఇ ఏ. వెంకటేశ్వర్లు, డిఇ సాయిలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్ కి డాక్టరేట్:



యాదాద్రి భువనగిరి/యాదగిరిగుట్ట, నవంబర్ 14 వుదయం ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఫిసికల్ ఎడ్యుకేషన్) గా పని చేస్తున్న బోనాల మహేశ్ డాక్టరేట్ పొంది కృషి పట్టుదల ఉంటే లక్ష్యసాధన సాధ్యమని చదువుల తల్లి సరస్వతి వరిస్తుందని మరొమారు నిరూపణ అయింది. పేద కుటుంబం లో పుట్టి విద్యా,వినయాలు ప్రభుత్వ పాఠశాలలో నేర్చి సోషల్ వేల్ఫేర్ భువనగిరి లో ఇంటర్మీడియట్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించే పీజీ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించి మాస్టర్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ ) వారు నిర్వహించే జాతీయ స్థాయి నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించి ఉస్మానియా యూనివర్సిటీ వ్యాయామ విద్య విభాగంలో పీహెచ్డీ అడ్మిషన్ పొంది సీనియర్ ప్రొఫెసర్ బీ సునీల్ కుమార్ గారి పర్యవేక్షణ లో "ఎఫెక్ట్ ఆఫ్ రెసిస్టన్స్ ట్రైనింగ్ ఫర్ ది డెవలప్మెంట్ ఆఫ్ మోటర్ ఫిట్నెస్ అండ్ ఫీషియోలాజికల్ వేరియబుల్ అమొంగ్ కబడ్డీ ప్లేయర్స్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ" అను అంశం ను ఎంచుకొని,అధ్యయన పత్రాలు యూనివర్సిటీ కి సమర్పించారు . దానిని పరిశీలించిన ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు విద్యవిభాగం లో అత్యున్నతమైన పట్టా అయిన డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్డీ )ని ప్రకటించి గౌరవించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మహేశ్ మాట్లాడుతూ తన పరిశోధన పూర్తి చేయడం లో సహకరించిన పాలమూరు యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ ఎల్. బీ. లక్ష్మీ కాంత్ రాథోడ్ , డీన్ ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్, ఐ. యు. టి.సెక్రెటరీ ప్రొఫెసర్ దీప్లా , పులిగిల్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి, రీసెర్చ్ స్కాలర్స్కు, ప్రొఫెసర్లుకు, తల్లిదండ్రులకు, మిత్రులకు, పులిగిల్ల పాఠశాల స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు.కిషన్ దాగంగా జర్నలిస్టులు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

సూర్యాపేట నవంబర్ 14(వుదయం) సూర్యాపేట పట్టణంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి గ్రంథాలయ పితామహుడు వట్టికోట ఆల్వార్ స్వామి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడానికి కృషి చేస్తానని, గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. తాను ఆర్కిటెక్ట్ అయినందున నూతన భవన నిర్మాణ సమయంలో పాఠకులకు అనుకూలంగా ఉండే విధంగా ప్లాన్ తయారు చేసేందుకు సహాయపడతానని అన్నారు. కలెక్టర్ తేజస్ నందాలాల్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని ఐదు లక్షల రూపాయలతో డిజిటలైజేషన్ చేయుటకు పాఠకులకు



మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడానికి చర్చిస్తామని గ్రంథాలయ పన్ను వసూలుకు డివిఓ కు మౌఖిక గా ఆదేశిస్తూ మున్సిపాలిటీ నుండి కూడా గ్రంథాలయ పన్ను వసూలుకు ఆదేశాలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కె నారాయణ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి, కక్కిరేణి శ్రీనివాస్ ,కౌన్సిలర్ సుదర్శన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ ఉద్యోగులు ఎంవి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో అండర్ డ్రైనేజ్ పనుల కోసం ఎస్టిమేట్ పరిశీలించిన కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

శంషాబాద్ ,నవంబర్14(వుదయం ప్రతినిధి): బదంగ్ పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ వసంత్ విహార్ ఫేస్-1 కాలనీలో అండర్ డ్రైనేజ్ సదుపాయం కల్పించేందుకు కార్పొరేటర్ మరియు బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఈ రోజు కొలతలు, ఎస్టిమేట్స్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, అమడపురం రాజు గౌడ్, వేణు గోపాల్ గౌడ్, కె. శ్రీ హర్ష, నరిమళ్ళ శ్రీనివాస్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రోహిత్, తిరుమలయ్య, చారి, రామ్ రెడ్డి, శ్రీశైలం, పర్వతయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.కాలనీవాసులు సూర్ణగంటి అర్జున్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి



చేరుకుని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు




నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి)విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు గురువారం నాడు జిల్లా కేంద్రంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళి అర్పించారు. దేశంలో బాలలకు పలు హక్కులు ఉన్నాయని, వాటిని పరీరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఆవరణలో జిల్లా పరిషత్ బాలికల, మరియు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో న్యాయ సేవా సదన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..... ఉచిత న్యాయ సేవల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించి ఉచిత న్యాయ సేవలను పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు తెలిపారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో తాము పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులు, న్యాయ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఏమైనా వివాదాలు ఉంటే వారి సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆయన తెలిపారు. బాలబాలికలకు యుక్తవయసు వచ్చేంతవరకు వారికి హక్కులు, భద్రత, రక్షణ, చదువు, పౌష్టికాహారం, విజ్ఞానాన్ని అందించడాన్ని ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బాధ్యతను సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా బాలలహక్కుల పరిరక్షణకు తోడ్పడుతోందని ఆయన చెప్పారు. విద్యార్థులు బాల్యాన్ని ఆనందంగా గడుపుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.

తరగతి గదిలో ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఏ విద్యార్థి పై కూడా తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమానమైన విద్యను అందించాలని జిల్లా జడ్జి కోరారు.

సీనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సవిత మాట్లాడుతూ.. బాలలు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి బాల్యం అత్యంత కీలకమని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వృధా చేయకుండా విద్యపై దృష్టి ఉంచాలని సూచించారు. డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ..విద్యార్థులు సెల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు, బానిసలు కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలల దినోత్సవం సందర్బంగా జిల్లా న్యాయ సేవాదికార సంస్థ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ, కోకో, క్రికెట్, వ్యాసరచన, చిత్రలేఖనం, వంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా న్యాయమూర్తి రాజేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత, డీఈవో గోవిందరాజులు, న్యాయవాదులు తదితరులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్లీడర్ బ్రహ్మేశ్వర రావు, ఉచిత న్యాయ సలహా న్యాయవాది మధుసూదన్ రావు నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, బార్ అసోసియేషన్ కార్యదర్శి పర్వత్ రెడ్డి, న్యాయవాదులు శ్యాంసుందర్రావు, రామచందర్, సత్యనారాయణ, ఖాజా రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీక పూజలు..



నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోనినంది వడ్డేమాన్ గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో కార్తీకమాస పూజను భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి.కార్తీక మాసంలో ప్రతిరోజు దీపారాధన అర్చనలు,హనుమంతునికి ఆకు పూజ, స్వామివారికి ఆశీర్వాహన సేవ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు పూజారి కేశవాచార్యులు లక్ష్మీకాంత్ ,భక్తజన బృందం పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించాలి ,

**టీజీపీఎస్సీ ప్రతిపాదించిన ప్రతి సూచన తూ.చ. తప్పకుండా పాటించాలి,**
**33 పరీక్షా కేంద్రాల్లో 9,478, మందికి గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ,**
**అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి,**
**అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రం కు రావాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి) గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్, స్పెషల్ అబ్జర్వర్ నాగార్జున రెడ్డి లతో కలిసి జిల్లాలో నవంబర్ 17,18,న నిర్వహించు గ్రూప్ -3 పరీక్ష సన్నద్ధతపై డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్,చీఫ్ సూపరిండెంట్స్, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.

జిల్లాలో పరీక్షకు హాజరయ్యే ప్రతి అభ్యర్థి ప్రశాంతంగా నిబంధనల ప్రకారం పరీక్ష రాసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్, మాట్లాడుతూ,%ొ%. నవంబర్ 17,18,న టి. జీ.పి.ఎస్.సి. ద్వారా నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో టి.జి.పి.ఎస్.సి నియమ, నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు వ్రాసే విధంగా చూడాలని, ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 9,478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పాలిటి అండ్ సొసైటీ ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) తేది 18.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రం గేటు మూసినా తర్వాత ఎవరిని లోపలికి అనుమతించబడదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను పోలీసుల ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూం నుండి టీజీపీఎస్సీ నిబంధనలు పాటిస్తూ తరలించాలని అధికారులను ఆదేశించారు. టి.జి పి.ఎస్.సి. గైడ్ లైన్స్ ను ప్రతి ఒక్కరూ చదివి, నిబంధనలు పాటించాలని, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా సందర్శించి త్రాగునీటి, విద్యుత్, సీటింగ్, సి.సి. కెమెరాల ఏర్పాటును, ఇతర మౌలిక వసతులను సరి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పరీక్ష రోజు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో ఒక ఆశ, ఒక ఏ.ఎన్.ఎం. లను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు వెళ్ళే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ అత్యంత పటిష్టంగా జరగాలని, చిన్న తప్పుకు కూడా ఆస్కారం ఉండవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులను చెక్ చేసేందుకు పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా సిబ్బంది ఉండాలని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ తో పాటు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకొని రావాలని తెలియజేశారు. పరీక్ష ప్రారంభానికి ముందే ఇన్విజిలేటర్లు ప్రతి అభ్యర్థి తమకు కేటాయించిన సీటులో కూర్చున్నారో లేదో చెక్ చేసుకోవాలని, ప్రతి అభ్యర్థికి నిర్దేశించిన జవాబు పత్రం, ప్రశ్నాపత్రం అందజేయాలని కలెక్టర్ తెలిపారు.అంతకు ముందు , చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు, రూట్ అధికారులకు పరీక్ష రోజు చేయవలసిన విధి, విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. పరీక్షా కేంద్రాల్లో సీటింగ్ , రూమ్ వారీగా అభ్యర్థుల కేటాయింపు, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు.

# ఉద్యోగులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి) వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్యోగ నిమిత్తం వెళ్లిన అధికారులపై దాడి చేసి గాయపరచడం అమానుషం అని దాడికి కారకులైన వారిని కుట్ర దారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో ఉన్నప్పుడు వారికి భద్రత కల్పించాలని, ఇటువంటి అమానవీయ చర్యలను ఇకముందు జరగకుండా ఈ చర్యకు బాధితులైన వారందరిపై కఠిన చర్యలు తీసుకొని పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా శాఖ తరపున విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనం ఎదుట గురువారం నాడు నిరసనను తెలియజేసినారు, దాడులకు గురైన ప్రభుత్వ ఉద్యోగస్తులైన ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మరియు పోలీస్ అధికారులు ఇతరులందరూ త్వరగా కోలుకోవాలని వారికి తమ సంఘం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి యుగంధర్ రెడ్డి, సింహారెడ్డి, సంజీవ గౌడ్ నరసయ్య తదితరులు పాల్గొని తమ నిరసనను తెలియజేసినారు.

# అల్ఫోర్స్, ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా బాలల సందడి





మంచిర్యాల నవంబర్ 14వుదయం జిల్లా కేంద్రంలోని స్థానిక బైపాస్ రోడ్ లో ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆల్ఫోర్స్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ బాలల సందడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పండిట్ జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళల ద్వారా విద్యార్థులు ఒత్తినిని జయంచవచ్చని మురియు విజయాన్ని సులువుగా నమోదు చేయవచ్చని విద్యార్థులకు బాలల దినోత్సవం ఒక గొప్ప పండుగ అని మరియు ఆనందంగా ఆహ్లాదకరంగా గడిపేటువంటి రోజు అని తెలిపారు. చిన్నారులు దేవుళ్ళతో సమానమని, వారిని చూడగానే ఎంతో ఆనందం కలుగుతుందని తద్వారా ఒత్తిడి నుండి మరియు వివిధ పనులలో నిమగ్నం అవడం వలన కలిగేటువంటి ఆయాసాన్ని కూడా చిన్నారుల చిరునవ్వుతో అధిగమించవచ్చని చెప్పారు. చిన్నారులకు ప్రాథమిక దశనుండే పలు నియమాలు మరియు నైతిక విలువల గురించి విస్రుంగా అవగాహన కల్పించడంతోపాటు వారి చేత అమలుపర్చే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని చెప్పారు. భారతదేశానికి జవహర్ లాల్ నెహ్రూ చాలా విశిష్ట సేవలనందించారని ప్రత్యేకంగా విద్యావిదానంలో పలు మార్పులను యుద్ధప్రాతిపదికాన అమలుపర్చి మరియు రాజ్యాంగంలో పొందుపర్చి పలు విప్లవాలకు మరియు మార్పులకు దిక్సూచి అయిన వారు చాలా గర్వించదగ్గ వ్యక్తి అని చెప్పారు. విద్యార్థులంటే నెహ్రూ చాలా ప్రేమా అని వారికి కావాల్సిన వనరులను ప్రాముఖ్యంగా కల్పించి చదరని ముద్ర వేసుకున్న మహనీయుడు నెహ్రూ ని అభివర్ణించారు. విద్యార్థుల జీవితాలలో చదువు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను తగిన ప్రాధాన్యతనివ్వాలని చెప్పారు. ఈ వేడుకలలో బాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి హమారా చాచ... హమారా చాచ.... నెహ్రూ చాచ, పిల్లలం దేవుళ్ళం చల్లని వారే నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు ప్రతిభపాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజాపేట లో నెహ్రూ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 14 వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలో రాజపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి కేదారి, పొట్టభతిని వెంకటేష్, రేగు సిద్ధులు రంగాల శ్రీనివాస్ సట్టు, సిద్ధులు, పొట్ట బత్తిని భద్రయ్య, గణేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం



చెన్నూరు నవంబర్ 14 వు దయం :జైపూర్ వికారాబాద్ జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులపై జరిగిన దాడులను ఖండిస్తూ తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం లో తహసీల్దార్ వనజా రెడ్డి మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన సమయంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ మండల పంచాయతీ అధికారి మాట్లాడుతూ ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమేనని, ప్రభుత్వ పథకాల అమలులో ప్రజలకు మేలుచేసే వారనీ, వారిపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# రాజాపేట లో టార్గెట్ కు మించి బిజెపి సభ్యత్వాల నమోదు : జిల్లా ఇన్చార్జి బొట్టు కృష్ణమూర్తి.

యాదాద్రి భువనగిరి/రాజాపేట నవంబర్ 14 వుదయం ప్రతినిధి: ప్రపంచ స్థాయిలో ఏ పార్టీకి లేనివిధంగా 11 కోట్ల సభ్యత్వాలు ఉన్న బిజెపి పార్టీ రాజాపేట మండలంలో కూడా టార్గెట్ మించి జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా క్రియాశీల సభ్యత్వ నమోదు ఇన్చార్జి బొట్టు కృష్ణమూర్తి తెలిపారు. గురువారం రాజాపేట లోని గెస్ట్ హౌస్ లో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి సభ్యత్వాల నమోదు ప్రజల నుండి ఉత్సాహంగా జరిగిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి తన సత్తా చాటనుందని జోస్యం చెప్పారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, సభ్యత్వ ప్రముఖ దాచేపల్లి శ్రీనివాసులు, కానుగంటి శ్రీనివాసులు, మెండు భగవాన్ రెడ్డి, ఎర్ర గోకుల వినోద్, శ్రీనివాస్ నాయక్, మేడబోయిన శివరాములు, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం...

మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల ఒకటో తారీకు నుంచి 30 తారీకు వరకు ఉచిత మధుమోహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మెట్పల్లి పట్టణంలో పలు కూడలల్లో నిర్వహిస్తున్నారు అందులో భాగంగా గురువారం కొత్త బస్టాండ్ వద్ద ఉచిత దయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు నివారణ కరపత్రాలు విడుదల చేశారు అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా 320జి చీఫ్ కోఆర్డినేటర్ లయన్స్ డాక్టర్ దిలీప్ రావు హాజరయ్యారు అనంతరం డాక్టర్ దిలీప్ రావు మాట్లాడుతూ మెట్పల్లి లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నవంబర్ ఒకటో తారీకు నుండి 30వ తేదీ వరకు పట్టణంలో పలు ప్రాంతాల్లో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని షుగర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు జీవితకాలం మందులు క్రమం తప్పకుండా వాడాలని



భయపడే అవసరం లేదని ఆహార జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని షుగర్ వ్యాధి రాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధి రాదని ప్రతి ఒక్కరూ దీని పై అవగాహన చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచితంగా నెలరోజుల పాటు జరుగుతున్న డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు పట్టణ గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మెట్పల్లి ద్వారా సంవత్సరానికి 8సార్లు కంటి వైద్య శిబిరం రెండు సార్లు గుండె వైద్య ఉచిత వైద్య శిబిరం నిర్వహించామన్నారు ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్లో ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపారులకు అంబ్రెల్లాల్సు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామనీ పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ జెడ్పి గడ్డం శంకర్ రెడ్డి వడ్డేపల్లి శ్రీనివాస్ అల్లాడి ప్రవీణ్ చాప కిషోర్ ఉషా కిరణ్ ప్రాహార్ తుకారాం గంగుల మురళి దొంతుల ఆంజనేయులు భాష నర్సింగారావు వెల్మల శ్రీనివాస్ మగ్రి భాస్కర్ బొమ్మెన శంకర్ వాసే గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు...

**–బాలల దినోత్సవం సందర్భంగా చిత్రలేఖన పోటీలు...**

**–గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసిన వాసవి వనిత క్లబ్ సభ్యులు**



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎంపీపీఎస్ మార్కండేయ వీధి పాఠశాలలో వాసవి వనిత క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో చిత్రలేఖన (టాలెంట్) పోటీలను నిర్వహించారు చిత్రలేఖన పోటీలలో విజేతలైన విద్యార్థులకు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు భూష మాధురి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తడుక మీరాబాయి ల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా కౌన్సిలర్ గంధం గంగాధర్ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను నైపుణ్యాన్ని వెలికి తీయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొని చక్కగా బోధించిన చిన్నారి విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ సెక్రటరీ వేలుకూరి భాగ్య ట్రెజరర్ జనగామ మధురిమ బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ ఏ పి కమిటీ చైర్మన్ జమున పాఠశాల ఉపాధ్యాయులు

# జవహార్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు...



మెట్పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి చివరి క్షణం వరకు దేశం కోసం బ్రతికిన భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మెట్పల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు ఈ మేరకు టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో కల్వకుంట్ల సుజీత్ రావు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు బాల బాలికలందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖుతుబొద్దీన్ పాషా వాకిటి సత్యం రెడ్డి రుత్త నారాయణ అందే మారుతి బాపూజీ కూన రాకేష్ గిరి బైండ్ల శ్రీకాంత్ నాగరాజు దినేష్ శేఖర్ రెడ్డి కట్ట మనోజ్ మోహన్ రెడ్డి జాఫర్ అమ్ముల పవన్ భరత్ ముద్దం ప్రశాంత్ మల్లేష్ యాదవ్ మజ్జు రాజేందర్ నరేందర్ రెడ్డి ప్రతాప్ వాల్గొండ నర్సయ్య అన్వర్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డైబెట్స్ డే...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) వరల్డ్ డైబిట్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలాపూర్ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల రన్ హై స్కూల్ విద్యార్థుల సౌజన్యంతో నిర్వహించడం జరిగింది అనంతరం బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలాపూర్ అధ్యక్షులు గంగాధర్ రాజనర్సయ్య అంజిరెడ్డి అరుణ్ రాకేష్ నాగచంద్ర ప్రకాష్ వెంకట స్వామి నారాయణ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ అరవింద్

మేట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులను గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కోమిరెడ్డి జ్యోతక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కోమిరెడ్డి జ్యోతక్క కుటుంబ సభ్యులను పరామర్శించి జ్యోతక్క మరణం వారి కుటుంబానికి తీరని లోటని కొమిరెడ్డి రాములు కొమిరెడ్డి జ్యోతి మెట్పల్లి ప్రాంతానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు ఈ పరామర్శలో ఎంపీ ధర్మపురి అరవింద్ తో పాటు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మెట్పల్లి పట్టణ బిజెపి అధ్యక్షులు బొడ్ల రమేష్ ఏలేటి నరేందర్ రెడ్డి వడ్డేపల్లి శ్రీనివాస్ సుంకేటి విజయ్ వెంకట్ రెడ్డి పన్నాల రాఘవరెడ్డి మిట్టపల్లి సాయి భీమనాతి విజయ్ తోకల సత్యనారాయణ సుంకే అశోక్ బోడ మారుతి తదితరులు పాల్గొన్నారు



# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ...

**–బాధితునికి అప్పగించిన కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్**



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) సిరిసిల్ల పట్టణానికి చెందిన నెల్లుట్ల వేణు అనే వ్యక్తి గత మూడు నెలల క్రితం కోరుట్ల పట్టణంలో ఫోన్ పోగొట్టుకున్నారు ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో సిఈఐఆర్ హెూటల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి బాధితునికి అప్పగించిన కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చునని తెలిపారు

# మాస్ట్రోలో బాలల దినోత్సవంలో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ధన మాస్ట్రో జూనియర్ కళాశాలలో చిల్డ్రన్స్ డే సందర్భంగా స్వయం పరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపన్యాసకులు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు ఉపన్యాసకులుగా ప్రిన్సిపల్ గా వ్యవహరించిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ బహుమతులను అందజేశారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని కరస్పాండెంట్ తెలిపారు

# మార్కెట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్



మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం నూతన పాలకవర్గ చైర్మన్ గా కూన గోవర్ధన్ బాధ్యతలు స్వీకరించారు నూతన పాలకవర్గ చైర్మన్ కూన గోవర్ధన్ కార్యాలయంకు విచ్చేయగా వ్యవసాయ కమిటీ కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్చం అందజేసి ఆహ్వానం పలికారు అనంతరం పదవి బాధ్యతల స్వీకరిస్తున్నట్లు సంతకాలు చేశారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు విచ్చేశారు నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్ మాట్లాడుతూ తమ గురువు కల్వకుంట్ల సుజిత్ రావు ఆశీస్సులతో చైర్మన్ బాధ్యత తీసుకున్నానని వారికి జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ ఉమ్మడి జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అలాగే ఈ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని రైతులకు నష్టం కాకుండా కార్యాలయ అధికారుల సహకారంతో వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి చేస్తానని నూతన భవన నిర్మాణానికి కల్వకుంట్ల సుజిత్ రావు సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్నారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కూన గోవర్ధన్ ని పిసిసి డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సన్మానించారు అనంతరం కార్యాలయ కార్యదర్శి సిబ్బంది పలువురు కూన గోవర్ధన్ ను సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో కార్యదర్శి ఎం ఇంద్రసేనారెడ్డి సూపర్వైజర్ హరికృష్ణ పాలక వర్గ సభ్యులు మానాల లింగారెడ్డి అందే భవిత రైతు నాయకులు సత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా కల్లెడ గంగాధర్ నారాయణ శేఖర్ రెడ్డి భరత్ వికాస్ శ్రీకాంత్ గిరి తదితరులు పాల్గొన్నారు

# అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం...

**–దిశా చైర్మన్ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్**

కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జరిగింది జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్లు బిఎస్ లత గౌతమ్ రెడ్డి లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిశ్వర్ధ పరంగా పని చేస్తున్నారన్నారు కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన చర్చించిన పరిష్కార విషయాలను



3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు జగిత్యాల జిల్లాను స్మార్ట్ సిటీలో భాగం చేస్తామని హామీ ఇచ్చారు ఇందులో భాగంగా సమావేశంలో అమృత్ పథకం సమగ్ర శిక్ష అభియాన్ నేషనల్ హైవేస్ గ్రామీణ సడక్ యోజన నేషనల్ హెల్త్ మిషన్ ఆవాస్ యోజన సెంట్రల్ ఫండ్ ద్వారా వివిధ రోడ్డు ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం మెట్రిక్ స్కాలర్షిప్లు మల్టీ సెక్యులర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ లేబర్ డిపార్ట్మెంట్ మైనారిటీ స్కూల్ నేషనల్ లైట్ మిషన్ స్వచ్ఛభారత్ పీఎం సమ్మిది పై రివ్యూ చేయడం జరిగిందని తెలిపారు ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు ఆదేశించారు స్వచ్ఛ భారత్ పంచాయితీ రాజ్ ఆర్ అండ్ బి ఉపాధి హామీ విద్యుత్ మిషన్ భగీరథ జాతీయ రహదారులు తదితర అంశాలపై సమీక్షించారు ఈకార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ మున్సిపల్ చైర్మన్లు ఆడువల జ్యోతి మోరా హనుమాన్లు వివిధ జిల్లా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సహకార రంగానికి ప్రభుత్వ సహకారం...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) సహకార రంగానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారముంటుందని ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు గురువారం జగిత్యాల జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిర్వహించిన 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున సహకార వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు జిల్లాలో సహకార సంఘాలు జాతీయ స్థాయికి ఎదగాలని అయన అకాంక్షించారు కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ పంటల మార్పిడి దిశగా రైతులను సహకార సంఘాల ప్రోత్సహించాలన్నారు దేశంలో డెయిరీ రంగంలోను చక్కర ఉత్పత్తులలోను సహకార సంఘాలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు జిల్లాలో సహకార సంఘాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు జిల్లాలో తొలిసారి సహకార వారోత్సవాలను నిర్వహించిన జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ అభినందనీయులన్నారు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో సహకార సంఘాలు రైసు మిల్లులను స్థాపించే దిశగా యోచించాలన్నారు సహకార సంఘాల స్వయం సమృద్ధి సాధించాలన్నారు మంచి నాణ్యత గల బియ్యాన్ని అందజేసే దిశగా సహకార సంఘాలు ఆలోచించాలన్నారు కార్యక్రమంలో పాల్గొన్న డిసియంఎస్ అధ్యక్షులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సహకార సంఘం పాత్రను కొనియాడారు దేశంలో డెయిరీ గృహ నిర్మాణం చక్కర ఉత్పత్తి రంగాలలో సహకార శాఖ పాత్రను గణనీయమైనదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధికి నాబార్డ్ తోడ్పాటునందిస్తుందని తెలిపారు ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాలా జ్యోతి జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ సహకార సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాల్లో ఆకట్టుకున్న డ్రోన్ల ప్రదర్శణ...

జిల్లాలోని ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ద్రవరూప యురియా పురుగుల మందులను పిచికారి చేసేందుకు సబ్సిడీపై ఇఫ్కో వారు అందజేసిన డ్రోన్ల ప్రదర్శనకు ప్రభుత్వ విప్ జగిత్యాల ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సహకార సంఘాల అధ్యక్షులు అధికారులు ఆసక్తిగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ డ్రోన్లు సేవలను మరిన్ని సంఘాలకు విస్తరించాలని కోరారు

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోనె రాజేష్ ఖన్నా నియామకం



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నూతనంగా తెలంగాణ ప్రభుత్వం చే నియామకమైన సీనియర్ న్యాయవాది గోనె రాజేష్ ఖన్నా ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ రాజేష్ ఖన్నాకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు సెక్రటరీ శ్రీనివాస్ ట్రెజరర్ రాజశేఖర్ రోజా సురేష్ రమణమూర్తి సత్యర్థ ప్రకాష్ కిషోర్ సదాశివరాజు శ్రీపతిరావు కె రమేష్ ఆంజనేయులు రాంగోపాల్ నవీన్ నరేందర్ పసి సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# గుర్రాల రాములు కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన గుర్రాల ప్రవీణ్ తండ్రి గుర్రాల రాములు బుధవారం మరణించగా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు పట్టణంలో రాములు కుమారుడు ప్రవీణ్ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎంభేరి నాగభూషణం నాయకులు పుప్పాల ప్రభాకర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్ పర్సన్ సమీప బంధువు మృతి

**–పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ సమీప బంధువు గురువారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళుసభ్యులను ఓదార్చారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు....

**–జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో ప్రముఖ స్వతంత్ర సమరయోధులు భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు ఇందులో భాగంగా ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా చివరి క్షణం వరకు దేశం కోసం తపించిన గొప్ప వ్యక్తి భారతరత్న పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పాఠశాలలో కళాశాలలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం జరిగిందన్నారు బాల బాలికలంటే ఆయనకు ఎంతో ఇష్టమని ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం కోసం సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ప్రధానిగా 16 సంవత్సరాలు ఆయన చేసిన సేవలు దేశాభివృద్ధికి పునాదులు పడ్డాయని పండిత్ జీగా ప్రాచుర్యం పొందారన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మ్యాకల నర్సయ్య చిట్యాల లక్ష్మీనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్ రాజు కండె నరేష్ తదితరులు పాల్గొన్నారు

# డయల్ యువర్ డిఎం కార్యక్రమం...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలకు తేదీ 15 11 2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం కలదు. కావున 8374534961 ఫోన్ నెంబర్ కి కాల్ చేసి ఏమైనా సమస్యలు ఉంటే తెలిపి తగిన సలహాలు సూచనలు తెలుపగలరని డిపో మేనేజర్ కోరారు

# కొమిరెడ్డి జ్యోతమ్మ మృతి బాధాకరం...

**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



మెట్ పల్లి నవంబర్ 14 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మాజీ శాసనసభ్యురాలు కొమిరెడ్డి జ్యోతమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మెట్పల్లి పట్టణంలోని కొమిరెడ్డి స్వగృహంలో గురువారం ఆమె కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ను కలిసి పరామర్శించారు అనంతరం కొమిరెడ్డి జ్యోతిమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు అలాగే ఉపాధ్యాయులు కోడూరు రఘు గౌడు పార్థివ దేహానికి నివాళులర్పించారు ఈ పరామర్శలో మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జట్టి లింగం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ నాయకులు జాజాల జగన్ రావు పుప్పాల ప్రభాకర్ పూదరి నర్సాగౌడ్ షేక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# అధికారులపై దాడి చేసిన వారిపై పిడి యాక్ట్ పెట్టాలి...

**–టీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్**







కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు ఉద్యోగుల పై దాడి చేసిన వారిపై పిడి యాక్టు పెట్టాలని టీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ప్రభుత్వంను కోరారు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తదితర అధికారులపై లగిచర్ల గ్రామంలో జరిగిన దాడికి నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా టీఈ జేఏసి జేఏసీ ఆద్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలుపడం జరిగిందన్నారు ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి దిగడం వలన ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీస్తాయని ఇటువంటివి మరోసారి పునరావృతం అయితే 10 లక్షల మంది ఉద్యోగులకు నాయకత్వం వహించే 206 ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల భాగస్వామ్యంతో ఉన్న జేఏసీ ఉద్యమ కార్యాచరణ కు పిలుపు నిస్తుందని హెచ్చరించారు కాగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అధికారులపై ఉద్యోగుల పై దాడికి నిరసనగా భోజన విరామ సమయంలో ఆందోళన ప్రదర్శన నిర్వహించారు ఈకార్యక్రమంలో

టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ట్రెసా అధ్యక్షులు యండి వకీల్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కలెక్టరేట్ ఏఒ హన్మంతరావు పిఆర్టియు అధ్యక్షులు బోయిన్పల్లి అనందరావు టిజిఒ సహా అధ్యక్షులు రవిబాబు అమరేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి షాహిద్ బాబు రవిచంద్ర రవీందర్ మహమూద్ రాజశేఖర్ రాజేందర్ రాజేశం సుగుణాకర్ హరి ప్రసాద్ భువనేశ్వర్ కుమారస్వామి సురేందర్ భాస్కర్ శ్రీనివాస్ మురళి చంద్రిక మమత శైలజ విజయలక్ష్మి అర్చన నాగరాజు సురేందర్ నాయక్ పూర్ణచందర్ ఆనంద్ రవి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రయ్య ముజాహిద్ ఖాన్ అరుణ అజీం వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

# బ్రహ్మోత్సవాల్లో భాగంగా తెప్పోత్సవం...



కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం కుంకుమార్చన నిత్య హోమం అనంతరం సాయంత్రం తెప్పోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ అర్చకులు టి వెంకటరమణ కట్కం రాజేశం బరుకం గంగ లక్ష్మీ నర్సయ్య గండ్ర గోపాల్ రావు ద్యాగ రాజారెడ్డి పోతుగంటి రాజేశం గౌడ్ పిట్టల రమేష్ నూతపెల్లి మధు గ్రామ మాజీ సర్పంచ్ తోట శారద లింగారెడ్డి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు తోట నారాయణ సత్యం రావు విటల్ రవీందర్ రెడ్డి భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు

**–బహుమతుల ప్రధానం...**

కోరుట్ల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) బాలల దినోత్సవం 2024 వేడుకల్లో భాగంగా హెచ్ ఐ సి ఎస్ ఏ అకాడమీ నౌనిహాల్ హై స్కూల్ సహకారంతో విద్యార్థులు తల్లిదండ్రులు కుటుంబాలు అందరికీ ఉచిత లానిటోరియం షోని ప్రారంభించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరుట్ల అధ్యక్షులు రేగొండ రాజేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పాఠ్యపుస్తకాల ఆధారంగా జ్ఞానాన్ని పొందాలంటే కాస్త కష్టంగా భావించుకోవచ్చు అదే ఇలాంటి కార్యక్రమాల ద్వారా చూసి ఆనందించడం ద్వారా చిరకాల విద్యార్థులకు లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు ఈ పాఠశాలలో ఈవెంట్ తేదీలు 14 నవంబర్ 2024 బాలల దినోత్సవం 17 నవంబర్ 2024 వరకు ఉంటుంది కావున ఇతర పాఠశాల విద్యార్థులు కూడా సందర్శించి అంతరిక్షం నక్షత్రాలు మరెన్నో అద్భుతాలను అన్వేషించడానికి ఈ ఉత్తేజకరమైన అవకాశాన్ని కోల్పోకుండా సందర్శించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ రహీం సిబ్బంది సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ మునవీర్ తదితరులు పాల్గొన్నారు



# మద్నూర్ లో ఘనంగా సహకార దినోత్సవం..




**(వుదయంప్రతినిది)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలకేంద్రంలో సహకార వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేద్రం లోని సింగిల్ విండో వద్ద సహకార పతాకాన్ని అధ్యక్షుడు శ్రీనివాస్ పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సొసైటీలు ఎనలేని సేవలు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోసొసైటీ సెక్రటరీ బాబురావు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలి

-గద్వాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)



జిల్లాలో మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలని ఈడియం శివ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మీ సేవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు వాటి ప్రాధాన్యతపై ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి మీ సేవ కేంద్రంలో ఆధార్ యు సి ఎల్ ఏర్పాటు చేసేందుకు ఈఎన్డి కి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే సదరం, ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రికల్చర్ లాంటి అన్ని రకాల సేవలను ప్రజలకు అందించే విధంగా మీ సేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

మీసేవ కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం నిధులను పెంచాలి .

ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా..



పరకాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)పరకాల పట్టణంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం నిధులను పెంచాలని నిరసిస్తూ ధర్నా నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం కావస్తున్నాం ఇంతవరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం చేత జిల్లా మండల స్థాయిలో విద్యాశాఖ అధికారుల పనితీరు మందగించి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తు, ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని అలాగే వసతి గృహాలకు మెస్ ఛార్జీలు పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేటు వంటి విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి కూడా పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందిస్తు వసతులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ మండల నాయకుడు బొజ్జ హేమంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పట్టణ కార్యదర్శి కొగిలసాయి తేజ మహేష్ సురేష్ వంశీ సాయి కృష్ణ ఉదయ్ పాల్గొన్నారు..

# లగచర్ల ఫార్మా పై రాజకీయం తగదు ...!

ఖమ్మం నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)::ఇటీవల లగచర్లలో ఫార్మా పరిశ్రమ కు సంబంధించి , రాజకీయాలు తగదని అధికార పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ రైతులను పావులుగా చేసుకొని సమస్యను జఠినం చేయడం మంచిది కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు బద్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఫార్మా అంశం ను ఘర్షణాత్మక రూపంలో తీసుకొని పోవడం ఎవరికి మంచిది కాదని , ఈ విషయంలో రైతులు బలి పశువులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులపై దాడి పాల్పడటం ఏ మాత్రం సమంజసం కాదని , పార్టీలు కూడా ఈ విషయాన్ని మరింత విషమ సమస్యగా మారే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. అఖిలపక్ష పార్టీలు , రైతులు , ప్రజాసంఘాల బాధ్యులు , స్థానిక ప్రజా ప్రతినిధులు ఇలా అందరి ఏకాభిప్రాయం తో ఫార్మా పై ఒక నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.

# సాక్షర స్కూల్ లో వైభవంగా బాలల దినోత్సవం..

(వుదయం(ప్రతినిది) కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని సాక్షర



స్కూల్ లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. ఉపాధ్యాయులుగా పని చేసిన అనుభవం గురించి విద్యార్థులు వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం అందే సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..

(వుదయం(ప్రతినిది) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పుల్లెన్ సాయిలు(మెడికల్) గారి నూతన గృహప్రవేశం కార్యక్రమంలోపాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి నల్చర్ భారతి రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు బి ఆర్ స్ మండల పార్టీఅధ్యక్షులు వెంకట్రావు దేశాయ్ మరియు మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# సహకార సంఘు వారోత్సవాలను విజయవంతం చేయాలి

నలజాల శ్రీనివాసరావు




కోదాడ రూరల్ నవంబర్ 14(వుదయం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యర్రవరంలో సహకార సంఘ వారోత్సవాలను పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు సహకార జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సహకార వారోత్సవాలు వారం రోజులపాటు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి , డైరెక్టర్లు బాణోతు నాన్ రాజు, గుగులోతు రవి , బాదినీ శీను, సూరేపల్లి మంగమ్మ, సీఈఓ షేక్ మౌలాలి సంఘ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కె జి కె స్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షునిగా మాచర్ల రాములు గౌడ్



స్టేషన్ ఘనపూర్ నవంబర్ 14/ వుదయం ప్రతినిధి : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం స్టేషన్ఘన్పూర్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య గౌడ్ సమక్షంలో ఎన్నుకోవడం అయినది అని మండల గౌరవ అధ్యక్షులుగా గట్టు రమేష్ గౌడ్ మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములగౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం రంజిత్ గౌడ్ మీది కొండ మాచర్ల బిక్షపతి గౌడ్ చాగల్ మందపురం అంజయ్య గౌడ్ ఇప్పగూడెం వంగ వేణు గౌడ్, శివునిపల్లి ప్రధాన కార్యదర్శి పులి శ్రీనివాస్ గౌడ్ ఘన్పూర్.కార్యదర్శి కత్తి శ్రీనివాస్ గౌడ్ మీదికొండ సహాయ కార్యదర్శి బత్తిని రాజు గౌడ్ పామునూర్ కమిటీ సభ్యులు పులి స్వామి నమ్మిలిగొండ గట్టు చిన్న కుమార్ కొత్తపల్లి రాఘవపూర్ వడ్లకొండ నరసయ్య చాగల్ వీరగోరి నారాయణ సముద్రాల పల్లె లక్ష్మీనారాయణ ఇప్పగూడెం బత్తిని నరేష్ విశ్వనాథ్పూర్ లను మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది అని జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య విలేకర్లకు తెలియజేసారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి

నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ , పార్టీ నేతలు



నల్లగొండ నవంబర్ 14(వుదయం ప్రతినిధి) : పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నవభారత నిర్మాణానికి ఎంతో కృషి చేశాడని నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. దేశ తొలి ప్రధాని, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత నిర్మాణంలో జవహర్ లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించాడని అన్నారు. దేశ తొలి ప్రధానిగా ఆర్థిక, సామాజిక, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి కోసం పలు సంస్కరణలు తీసుకువచ్చాడని తెలిపారు. నెహ్రూ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, సమద్, చిన్నాల అలివేలు జానయ్య, జూలకంటి సైదిరెడ్డి, కిన్నెర అంజి, గాలి నాగరాజు,మామిడి కార్తీక్, సుంకు ధనలక్ష్మి, పాదం అనిల్, వెంకట్ రెడ్డి, కంచర్ల ఆనంద్ రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, రంజిత్, గోవర్ధన్, పెరిక హరిప్రసాద్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు సహకరించి అభివృద్ధికి పాటుపడండి

-అలంపూర్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కులగణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం చేస్తున్నదని దీని ద్వారా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తమ ఆట, పాట ద్వారా డప్పు కొడుతు ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం మానవపాడు మండలం బోరవెల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ సారథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సమగ్ర కుటుంబ సర్వే, డ్రగ్స్, పాన్ గుట్కా నిషేధం, అక్షరాస్యత, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ప్రజలు, కళాకారులు మొహమ్మద్, రాహుల్, హజరత్, భూపతి, స్వామి, రమాదేవి, కేశవులు, కృష్ణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఉన్నవారు ప్రతిరోజు క్రమం తప్పకుండా మందులు వాడాలి

-డిపిసి శ్యాంసుందర్

-గద్వాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్దకల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు షుగర్ వ్యాధిపై అవగాహన కలిగించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని, ఉదయం వ్యాయామం, నడక కొనసాగించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న ఆశా కార్యకర్తలు షుగర్ పేషెంట్లకు ప్రతినెల పరీక్షలు నిర్వహించి ఫాలో అప్ నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ మానవ శరీరంలో ప్యాంక్రియాస్ గ్రంధి తగిన ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం వల్ల డయాబెటిస్ వస్తుందని, టైప్ వన్ డయాబెటిస్ ఇన్సులిన్ తీసుకోవాలని టైప్ టు డయాబెటిస్ క్రమం తప్పకుండా మందులు వాడాలని నిర్లక్ష్యం వహించిన, కండ్ల యందు నరాల యందు, కిడ్నీల యందు ప్రభావితం చూపిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్ టి ఎస్. రమేష్, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రత్తి కొనుగోలు (సీసీఐ ) కేంద్రాన్ని సందర్శించిన - ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : అలేరులోని శ్రీ మల్లికార్జున కాటన్ జిన్నింగ్ మిల్లులో ప్రత్తి కొనుగోలు (సీసీఐ ) కేంద్రన్ని సందర్శించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి. సీసీఐ కేంద్రంలో ప్రత్తి విక్రాయించడానికి వచ్చిన రైతులను కలిసి అక్కడ నిర్వాహకులతో మాట్లాడి కొనుగోలు కి సంబంధించిన పరిస్థితిలను పరిశీలించటం జరిగింది. కొనుగోలు విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా చూడాలని అక్కడి నిర్వాహకులకు తెలియచేయటం జరిగింది. రైతులు నాణ్యమైన పత్తిని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యమైన ధరణు పొందాలని రైతులకు తెలియచేయటం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన మా దృష్టికి తీసుకురావాలని వెంటనే పైధికారులతో మాట్లాడి మీ సమస్య లను పరిష్కరిస్థామని రైతులకు ధైర్యం చెప్పటం జరిగింది.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బిర్లా ఫౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత




యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట : నవంబర్ వుదయం ప్రతినిధి : యాదగిరిగుట్ట పట్టణంలో నివసిస్తున్న పోతర్ల వెంకటేష్ కూతురు వివాహానికి సహాయం కోరగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య, వారి సతీమణి బిర్లా ఫౌండేషన్ చైర్మన్ అనిత ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని తన వ్యక్తి గత సహాయకులు కంచర్ల బలరాం చేతుల మీదుగా అందజేసారు.